# కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ : ఆదివారం, 28 ఏప్రిల్ 2024

సంపుటి: 14, సంచిక: 23, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam





## ఉగ్రవాదాన్ని తుడిచి వేసిన మోడీ

మూడవసారి మోడీని ప్రధానిని చేయాలి

ఎన్నికల ప్రచారంలో అమిత్ షా పిలుపు

02

## కరెంట్ కోతలపై కేసీఆర్ ట్వీట్

రోజుకు పదిసార్లు పోతుందని ఎద్దేవా

అన్నం తింటుంటే రెండుసార్లు పోయిందని ట్వీట్



హైదరాబాద్ ఏప్రిల్ 27(నిఘా న్యూస్): బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సోషల్ మీడియాలోకి ప్రవేశించారు. శనివారమే ఎక్స్ ఖాతా తెరిచిన కేసీఆర్ రాష్ట్రంలో నెలకొన్న సమస్యలను ప్రస్తావిస్తూ ట్వీట్లు –మిగతా 2వ పేజీలో



కేసీఆర్.. నీ గుడ్లు పీకి గోటీలు ఆడుకుంటా, నీ పేగులు తీసి మెడలో వేసుకుంటా, ఆఖరికి నీ ముడ్డి మీద చెడ్డి కూడా గుంజుకుంటా ఇది సీఎం మాట్లాడే భాషేనా..! తెలంగాణ సాధించిన వ్యక్తిని, ఇన్నేండ్లు పోరాటం చేసిన వ్యక్తిని, వచ్చిన తెలంగాణను తెల్లగా చేసిన వ్యక్తిని, మంచినీళ్లు, సాగు నీళ్లు, కరెంట్ కోసం తండ్లాడిన వ్యక్తిని పట్టుకుని తిట్టడం ధర్మమేనా - కేసీఆర్

# ఇన్ని బూతులు...
# తిట్టొచ్చునా

కొత్తగా గడ్డపార పట్టి తవ్వాల్సిన అవసరం లేదు

అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్

గత ప్రభుత్వంలో అమలైన పథకాలను అమలు చేయొచ్చు కదా

వరి కోతలు పంట పొలాలతో పాలమూరు పచ్చబడింది

ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో కొనే దిక్కు లేదు

నాగర్ కర్నూలు ప్రచారంలో కెసిఆర్

నాగర్‌కర్నూల్ ఏప్రిల్ 27(నిఘా న్యూస్): బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అమలు చేయడం లేదని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిలదీశారు. కొత్తగా గడ్డపార పట్టి తవ్వాల్సిన అవసరం లేదు కదా. గత ప్రభుత్వంలో అమల్కెన పథకాలను అమలు చేయొచ్చు కదా అని అడిగారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో నిర్వహించిన రోడ్ షోలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు.ఇవాళ గొప్పదినం. తెలంగాణ పార్టీ పుట్టిన దినం. 23 ఏండ్ల క్రితం తెలంగాణ సాధించాలని ఆనాడు పిడికెడు మందితో, గుండె ధైర్యం తెచ్చుకుని ఏపీ నుంచి –మిగతా 2వ పేజీలో



## మల్లారెడ్డి మాటలతో... బట్టబయలైన
## బిజెపి, బీఆర్ఎస్ బంధం

రిజర్వేషన్ల రద్దుకు బిజెపి కుట్రలు

పూర్తి హిందూరాజ్యంగా మార్చే కుయుక్తులు

దామాషా ప్రకారం రిజర్వేషన్లు మా సిద్ధాంతం

అందుకే కులగణన చేపట్టాలన్నది కాంగ్రెస్ నిర్ణయం

400 సీట్ల లక్ష్యం వెనక రాజ్యాంగం మార్చే కుట్ర

మీడియా సమావేశంలో సిఎం రేవంత్



హైదరాబాద్ ఏప్రిల్ 27(నిఘా న్యూస్): అన్ని కులాలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించడమే కాంగ్రెస్ పార్టీ అజెండా అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. దేశంలో బీసీలు 50 శాతానికి పైగా ఉన్నారని, జనగణన చేసి వారికి రిజర్వేషన్లు పెంచుతామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఈ దేశ రాజకీయాలను, సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను ప్రభావితం చేసే అంశంపై విస్పష్టంగా మాట్లాడాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకుందని అన్నారు. దేశంలో రిజర్వేషన్లు కొనసాగాలంటే కాంగ్రెస్‌కు ఓటేయాలని రేవంత్ విజ్ఞప్తి చేశారు. శనివారం –మిగతా 2వ పేజీలో

## నేరాలు ఘోరాల్లో
## జగన్‌ది పిహెచ్‌డి

గులకరాయితో హత్యాయత్నం చేశానని నాపై నింద వేశారు

బ్యాండేజీ తీయడంతో బండారం బట్టబయలు

నెల్లూరు ప్రచారంలో చంద్రబాబు



నెల్లూరు ఏప్రిల్ 27(నిఘా న్యూస్): నేరాలు, ఘోరాలు, అరాచకాల్లో సీఎం జగన్ రెడ్డి పీహెచ్డీ చేశారని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరోపించారు. రాష్ట్రంలో దొంగలు పడ్డారని మనల్ని మనం కాపాడుకోవాలంటే అందరం కర్రలు చేతపట్టి రోడ్ల మీదకి రావాలని పిలుపునిచ్చారు. రాతియుగం పోవాలి, స్వర్ణయుగం రావాలని చెప్పారు. ఈ ఎన్నికల్లో తాము అధికారంలోకి వస్తే అభివృద్ధి చేస్తాం. వైసీపీ –మిగతా 2వ పేజీలో

## కాంగ్రెస్‌కు సిపిఎం మద్దతు

తెలంగాణ లోక్‌సభ ఎన్నికల్లో కీలక పరిణామం

పోటీ నుంచి సిపిఎం అభ్యర్థుల విరమణ

సిఎం రేవంత్ తో తమ్మినేని సీతారాం చర్చలు



హైదరాబాద్ ఏప్రిల్ 27(నిఘా న్యూస్): తెలంగాణ లోక్‌సభ ఎన్నికల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. కాంగ్రెస్ పార్టీకి మద్దతివ్వాలని సీపీఎం నిర్ణయించుకుంది. సీపీఎం ముఖ్యనేతలతో రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారు. పిఎం ముఖ్య నేతలు శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. లోక్‌సభ స్థానాల్లో మద్దతివ్వాలని సిపిఎం నేతలను రేవంత్ రెడ్డి కోరినట్లు సీపీఎం నేత తమ్మినేని –మిగతా 2వ పేజీలో



మోడీ గుప్పిట్లో...

## రాజ్యాంగ వ్యవస్థలు

కెసిఆర్ కనుసన్నల్లోనే ఫోన్ ట్యాపింగ్

బీజేపీ మతతత్వ వాదాన్ని అడ్డుకోవాలి

ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆరోపణలు

వరంగల్ ఏప్రిల్ 27 (నిఘా న్యూస్): దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రమాదంలో ఉందని, కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ప్రజాస్వామ్యంపై దాడి చేస్తుందని –మిగతా 2వ పేజీలో

## జగన్‌కు మనసు ఉంది...
## పేదల పట్ల ప్రేమ ఉంది

ఐదేళ్ల పాలన చరిత్రలో నిలుస్తుంది

99శాతం హామీలు అమలు చేసిన ఘనత మాది

మరింత మేలు చేసేలా ముందుకు

వైసిపి మేనిఫెస్టో విడుదల చేసిన జగన్



అమరావతి ఏప్రిల్ 27 (నిఘా నిఘా): ఆంధ్రప్రదేశ్‌లో గత 58 నెలల కాలంలో హామీలు అమలు చేసిన తీరు చరిత్రలోనే నిలిచిపోతుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. ఎలాంటి సమస్యలు వచ్చినా చిరునవ్వుతో ప్రజలకు తోడుగా ఉన్నామని, ఆఖరికి కోవిడ్ లాంటి కష్టకాలంలోనూ సాకులు చెప్పకుండా సంక్షేమం అమలు చేశామని సీఎం జగన్ చెప్పారు. శనివారం ఉదయం తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టో 2024ను విడుదల చేశారు. మేనిఫెస్టో అంటే పవిత్రమైన గ్రంథం. గతంలో ఎన్నికలప్పుడు –మిగతా 2వ పేజీలో

జగన్ పాలనలో... ఆగమైన

## ఎస్సీ ఎస్టీల బతుకులు

మీ ఏలుబడిలో 28 పథకాలను నిర్దయగా నిలిపివేశారు

సిఎం జగన్‌కు షర్మిల లేఖ



అమరావతి ఏప్రిల్ 27(నిఘా న్యూస్): ఆంధ్రప్రదేశ్‌లో దళితులు, ఆదివాసీలు, గిరిజనులపై దాడులు విపరీతంగా జరుగుతున్నా చర్యలు లేవని పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల మండిపడ్డారు. ఘనత వహించిన మీ ఏలుబడిలో –మిగతా 2వ పేజీలో

# ఎన్టీఆర్ శిష్యుడు కెసిఆర్

ఆయన భారతదేశం పార్టీ పెట్టాలనుకుంటే..

కెసిఆర్ జాతీయస్థాయి పార్టీ పెట్టాలనుకున్నాడు

మోడీకి మద్దతు ఇచ్చి తప్పయిందని చెంపలేసుకున్నాం

కాళేశ్వరంపై విచారణకు పిలిస్తే తప్పేముంది

మీడియాతో చిట్‌చాట్‌లో కెటిఆర్



హైదరాబాద్ ఏప్రిల్ 27(నిఘా న్యూస్): కాళేశ్వరంపై విచారణకు మాజీ సీఎం కేసీఆర్ ను పిలిస్తే తప్పులేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ వెంటనే మాజీ ముఖ్యమంత్రి నుంచి తెలుసుకోవాలనుకోవడం తప్పులేదంటూ చమత్కరించారు. తాము కేంద్రంలోని బీజేపీ సర్కారుకు అంశాల వారీగానే మద్దతు ఇచ్చామని అన్నారు. ప్రధాని మోదీ మాట నమ్మి నోట్ల రద్దుకు సహకరించామని చెప్పారు. తర్వాత చెంపలేసుకున్నామని అన్నారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో కేటీఆర్ చిట్ చాట్ –మిగతా 2వ పేజీలో

## సారా వ్యాపారం చేస్తున్న జగన్

30వేల మంది మహిళల అదృశ్యంపై మాట్లాడరేం

సిఎం జగన్ సారా వ్యాపారిలా వ్యవహరిస్తున్నారు

గంజాయి విక్రయించే వాళ్లను ఉక్కుపాదంతో అణచివేస్తా

కాకినాడ రూరల్ నియోజకవర్గం ప్రచారంలో పవన్ కళ్యాణ్



కాకినాడ,ఏప్రిల్27(నిఘా న్యూస్): రాష్ట్రంలో 30వేల మంది మహిళలు అదృశ్యమైనా సీఎం జగన్ ఒక్కసారి కూడా స్పందించలేదని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. రాష్ట్రంలో ఏ మూలకు వెళ్లినా గంజాయి దొరుకుతోంది. కూటమి ప్రభుత్వం వచ్చాక గంజాయి విక్రయించే వాళ్లను ఉక్కుపాదంతో అణచివేస్తామని హెచ్చరించారు. తూర్పుగోదావరి జిల్లా కాకినాడ రూరల్ నియోజకవర్గంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారసభలో ఆయన –మిగతా 2వ పేజీలో

# ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

### హాజరైన నామ నాగేశ్వరరావు, పువ్వాడ అజయ్ ఎమ్మెల్సీ తాతా మధు వద్దిరాజు రవిచంద్ర



**ఖమ్మం, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఖమ్మం జిల్లా పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను పార్టీ జిల్లా అధ్యక్షులు తాతా మధు ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి, ఒకరి నొకరు తినిపించుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలతో జరిగిన సమావేశంలో నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎన్టీఆర్ ఏవిధంగానైతే చరిత్ర తిరగరాశారో అదే విధంగా కెసిఆర్ నాయకత్వంలో పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అత్యధిక సీట్లు గెలిచి చరిత్రను తిరగ రాస్తుందని చెప్పారు. పార్లమెంటులో తెలంగాణ బిల్లు ప్రవేశపెట్టిన పుడు తాను మొదట ఓటు వేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని,చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు తాతా మధు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, సుడా మాజీ ఛైర్మన్ బస్సు విజయకుమార్, నాయకులు ఆర్జేసీ కృష్ణ,పగడాల నాగరాజు, బిచ్చాల తిరుమలరావు,ఉప్పల వెంకటరమణ, తాజుద్దీన్, ఉద్యమ నాయకులు బొమ్మెర రామ్మూర్తి, సుబ్బా రావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలి

### మహేశ్వరం బిజెపి ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్



**పహాడీషరీఫ్, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. మహేశ్వరం మండల పరిధిలోని మన్సాన్పల్లి చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన విజయచంద్ర హాస్పిటల్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన్సన్ పల్లి క్రాస్ రోడ్ లో కాల్వకోల్ గ్రామ ఉపసర్పంచ్ బొజ్జం చెంద్రయ్య యాదవ్ కుమారుడు డా.బొజ్జం ప్రవీణ్, డా.స్రవంతి దంపతులు విజయ్ చంద్ర హాస్పిటల్ ను ఏర్పాటు చేశారన్నారు. ప్రజలందరికీ నాణ్యమైనటువంటి వైద్యం అందించాలని యజమాన్యాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం ఎంపీపీ కొండే వెంకటేష్ అమీర్పేట్ సర్పంచ్ శ్రీశైలం గౌడ్ చంద్రయ్య గౌడ్ పెండ్యాల యాదయ్య గౌడ్ శేఖర్ గౌడ్, జైపాల్ రెడ్డి, నందీశ్వర్ రాజు యాదవ్, శివా యాదవ్, భరత్ రెడ్డి, హాస్పిటల్ యాజమాన్యం పాల్గొన్నారు.

# బిజెపిలో చేరిన కాంగ్రెస్ నేతలు



**నారాయణపేట, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలో శనివారం కాంగ్రెస్ పార్టీ నుంచి బిజెపి పార్టీలో చేరిన బంగ్లా లక్ష్మీ కాంత్ రెడ్డి తమ నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈటి సమావేశానికి నారాయణపేట జిల్లా నుంచి మక్తల్ నియోజకవర్గం నుంచి బిజెపి నాయకులు సీనియర్ నాయకుడు నాగురావ్ నమోజి కర్ని స్వామి భాస్కర్ గద్వాల మాజీ ఎమ్మెల్యే డీకే భర్త సింహారెడ్డి లక్ష్మీకాంత్ రెడ్డి నర్వ మండల బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగు రావు నమోజి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై పదునైన మాటలతో నిప్పులు చెరిగారు ఓటుకు నోటు దొరికిపోయిన దొంగ జూటకోరు అన్నారు. బిజెపి పార్టీ పార్లమెంట్ అభ్యర్థి డీకే అరుణ ను భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. వీవీధ పార్టీల నుంచి సుమారు 50 మంది బిజెపి పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి నాగురావ్ పార్టీ కండవా కప్పి పార్టీలో చేర్చుకున్నారు. సమావేశంలో కార్యకర్తలకు మండల బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి దేవాలయంలో రక్తదాన శిబిరం

### కార్పొరేటర్ కక్కిరేణి చేతన



**హబ్సిగూడ, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన ఆధ్వర్యంలో పీవీ నరసింహారావు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ వారి డాక్టర్ భరత్ సౌజన్యంతో డివిజన్లోని గోఖలే నగర్ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కక్కిరేణి చేతన మాట్లాడుతూ వేసవికాలంలో రక్తపు నిలువలు చాలా తక్కువగా ఉంటాయని ఇప్పుడు మీరు ఇచ్చే రక్తం ఎంతోమంది అభాగ్యలకు ఆసరా అవుతుందని అన్నారు. దాతలకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ కక్కిరేణి హరీష్, సంజయ్ పటేల్, న్యాలకొండ సుమన్ రావు, చెల్లోజు ఎల్లాచారి, గడ్డం సాయికిరణ్, దారం వెంకటేష్ గుప్తా, చింతకింది ప్రవీణ్, రమేష్ నాయక్ భరత్, శశి కుమార్, బొడ్డుపల్లి వెంకటేష్ ఇతర దాతలు ట్రస్ట్ ప్రతినిధులు ప్రసాద్ అనిత శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# పాలేరు కాంగ్రెస్ నేతల సమావేశం

### సమావేశానికి హాజరైన మాజీ మంత్రి సంభాని పొంగులేటి తుమ్మల



**ఖమ్మం, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. శనివారం నగరంలోని ఎస్ ఆర్ గార్డెన్స్ లో ఖమ్మం,టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్ లో పాలేరు నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశాల్లో మంత్రులు మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో 50 వేల ఓట్ల మెజారిటీతో గెలిపించారని, ప్రజలకు ఎప్పుడూ రుణపడి ఉంటామని లోక్ సభ ఎన్నికల్లో రఘు రాం రెడ్డిని ఇంతకు నాలుగు రెట్ల మెజారిటీతో పట్టం కట్టాలని, నేటి మా పదవులు ప్రజల చలువ అని అన్నారు. మతోన్మాద బీజేపీ సర్కారు ను గద్దె దించుదాం అని పిలుపునిచ్చారు. పాలేరు సమావేశానికి మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ హాజరవ్వగా లోక్ సభ అభ్యర్థి రఘురాం రెడ్డి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ విజయానికి ముమ్మర కృషి చేస్తానని సంభానీ ప్రకటించారు. కాంగ్రెస్ నగర అధ్యక్షుడు మహ్మద్ జావేద్, కాంగ్రెస్ ఖమ్మం రూరల్ మండలాధ్యక్షులు కళ్లెం వెంకట రెడ్డిల అధ్యక్షతన జరిగిన ఈ సమావేశాల్లో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువాళ్ళ దుర్గాప్రసాద్, పీ సీ సీ నుంచి పాలేరు నియోజకవర్గ పరిశీలకులు అశోక్ గౌడ్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, నాయకులు మద్దినేని స్వర్ణ ఐకుమారి, మద్ది శ్రీనివాస రెడ్డి, రామ సహాయం నరేష్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, నల్లమల వెంకటేశ్వర రావు, జెడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్, ఎంపీపీ వజ్జా రమ్య, మంగీలాల్ పలువురు కార్పొరేటర్లు, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, సీపీఐ నాయకులు దండి సురేష్, మహ్మద్ మౌలానా సలాం, జానీ మియా, సీపీఎం నాయకులు యర్రా శ్రీకాంత్, విక్రమ్ జబ్బార్, నవీన్ రెడ్డి, అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ నిర్లక్ష్యం.. మూగజీవాల పాలిట శాపం



**కారేపల్లి, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** గట్టి గాలి వీస్తే తెగిపడే విద్యుత్ తీగలు. నేలకు దగ్గరగా వంగిపోయి ప్రమాదకరంగా మారిన విద్యుత్తు తీగలు మూగజీవాల పాలిట మృత్యు పాశాలుగా తయారవుతున్నాయి. వాన కాలంలో మాత్రమే కనిపించే విద్యుత్ సరఫరా సమస్యలు ప్రస్తుతం అకాల వర్షాలు ఈదురుగాలులతో ఎండాకాలంలోనూ అనివార్యంగా మారుతున్నాయి. అయినప్పటికీ విద్యుత్ అధికారుల లో చలనం రావడం లేదు. విద్యుత్ సరఫరా వ్యవస్థలో నిర్మాణ, నిర్వహణ లోపాలు అభం శుభం తెలియని మూగజీవాల పాలిట శాపాలుగా మారుతున్నాయి. ఇటీవల జరిగిన రెండు వరుస విద్యుత్ ప్రమాద సంఘటనలో పలు మూగజీవాలు బలి అయ్యాయి రైతులకు కన్నీళ్లు మిగిల్చారు. ఘటనలు చోటు చేసుకున్న సందర్భంలోనే హడావిడి చేసి చేతులు దులుపుకుంటున్న అధికార యంత్రాంగం పటిష్టమైన చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమవుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. మండలంలోని సూర్య తండ గ్రామ పంచాయతీ పరిధిలో ఇటీవల కురిసిన భారీ వర్షానికి విద్యుత్ తీగలు ఎక్కడికక్కడ నేలకొరిగాయి. సూర్య తండ గ్రామ సమీపంలో బానోత్ లక్ష్మణ్ పొలంలో నుండి వెళ్తున్న త్రీఫేస్ విద్యుత్ తీగ కిందపడి ఐదు రోజులవుతున్నా విద్యుత్ అధికారులు పట్టించుకోకుండా గ్రామాలకు విద్యుత్ సరఫరా చేయడంతో నేలకు ఒరిగిన విద్యుత్ తీగకు తగిలి మూడు ఆవులు శనివారం అక్కడికక్కడే మృతి చెందాయి. అదే గ్రామానికి చెందిన బానోత్ రాంచంద్, బాధవత్ హన్మ,బానోత్ మోతిలాల్ ఆవులుగా గుర్తించినట్లు స్థానికులు తెలిపారు.

# జేఈఈలో సత్తా చాటిన ఎస్ఆర్ కళాశాల విద్యార్థులు



- **జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో ఆలిండియా 2072 ర్యాంకు**
- **పదిమందికి పైగా ఆల్ ఇండియా 20 వేల లోపు ర్యాంకులు**

**నెల్లూరు, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** ఇటీవల ఎన్ టి ఏ విడుదల చేసిన జేఈ ఈ మెయిన్స్ ఫలితాలలో అత్యుత్తమ ర్యాంకులతో ప్రతిభ కనబరిచినటువంటి నెల్లూరు ఎస్ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఈ సందర్భంగా జోనల్ ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి డీన్ రాంబాబు కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఎస్సార్ జూనియర్ కళాశాల విద్యార్థులు జె మెయిన్స్ లో ఉత్తమ ర్యాంకులతో ప్రతిభని కనబరిచారు ఓబిసి విభాగంలో శరత్ తేజ 99.42 పర్సంటేలతో ఆల్ ఇండియా 2072 ర్యాంక్ ని కైవసం చేసుకున్నారు అలాగే పిన్నమ్మ రెడ్డి శివ సాత్విక్ ఆల్ ఇండియా 4708, సనత్ బాబు, ఆల్ ఇండియా 5295, దివ్య కొత్త ఆల్ ఇండియా 7447, నీరజ్ కుమార్ ఆల్ ఇండియా 9607, అభిరాం రెడ్డి ఆల్ ఇండియా 10281, లక్ష్మీ యశ్వంత్ ఆల్ ఇండియా 10887, ఇలా 20 వేల లోపు ఆల్ ఇండియా ర్యాంకులను 10 మంది సాధించారు. ఆల్ ఇండియా ర్యాంకులు సాధించిన వారిని ఎస్సార్ ఎడ్యుకేషనల్ అకాడమీ వ్యవస్థాపకులు వరదారెడ్డి, డైరెక్టర్ సంతోష్ రెడ్డి, మధుకర్ రెడ్డి, సీఈఓ సురేందర్ రెడ్డి, డీజీఎం గోవర్ధన్ రెడ్డి అభినందించారు. అలాగే బోధన సిబ్బందిని బోధినేతర సిబ్బందిని అభినందించారు. రానున్న రోజుల్లో ఇంకా మంచి ర్యాంకుల కోసం కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ జిఎం రాజేంద్రప్రసాద్,జోనల్ ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి, అకాడమిక్ డీన్ రాంబాబు, కృష్ణారెడ్డి ఏజీఎం వివి నాయుడు ప్రిన్సిపల్ అమరేందర్ రెడ్డి, సుబ్బారెడ్డి, నరసింహారావు జయప్రకాష్,కిరణ్ శైలేష్, ఏవో కోదండరాం, రమేష్, నాగిరెడ్డి, ఫియాజ్, పాల్గొన్నారు.

# షిర్డీ సాయి రజతోత్సవ వార్షిక బ్రహ్మోత్సవాలు

### ఈనెల 28 నుంచి 30 వరకు నిర్వహణ




**ఉప్పల్, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** శ్రీ షిర్డీ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉప్పల్ లోని ధర్మపురి కాలనీలో వెలసిన శ్రీ షిర్డీ సాయిబాబా దేవాలయంలో మూడు రోజుల పాటు రజతోత్సవ వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ నెల 28 నుంచి30 వరకు మూడు రోజుల పాటు ఈ బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. 28న ఆదివారం చవితి మూల నక్షత్ర సమయాన సాయిబాబా కాకడ హారతితో బ్రహ్మోత్సవాలు మొదలవుతాయని ట్రస్టు బాధ్యులు ప్రెసిడెంట్ ఎం.మధుకర్ రెడ్డి వివరాలను తెలిపారు. శ్రీ షిరిడి సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ధర్మపురి కాలనీ సాయిబాబా ఆలయ నిర్మాణం ఏర్పాటు చేసి 25 సంవత్సరాలు అయిందని వారు తెలియజేశారు. విశేష పూజల అనంతరం ధ్యాన పూర్వక అష్టోత్తర కలశారధన, సహస్ర ఘటారాధన పూజలు జరుగుతాయి. తర్వాత 108 ద్రావ్యాద్రి కళశాలతో సాయిబాబాకు అభిషేకం జరుగుతుంది. అనంతరం లక్ష్మీ గణపతి హెూమం, సరస్వతి మంత్ర హెూమం, సర్పదోష నివారణ హెూమం, సంపూర్ణ నవ గ్రహ హెూమం, నక్షత్ర శాంతి హెూమం, మహా సుదర్శన హెూమం జరుగనున్నాయి. మధ్యాహ్నం ప్రసాద వితరణ కార్యక్రమం వుంటుంది. సాయంత్రం సర్పదోష సామూహిక పూజ, అమ్మ వారికి లక్ష పుష్పార్చన వుంటాయి. మరుసటి రోజు సోమవారం ఈ నెల 29 చవితి నాడు గోపూజ, అష్టోత్తర శతకలశారాధన, పరిచార దేవతా హెూమాలు నిర్వహించబడతాయి. సాయంత్రం పరివార దేవతా హెూమాలు జరుగుతాయి. రాత్రి శివుడికి లక్ష బిల్వార్చన పూజలు నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాలలో మూడో రోజు, ఆఖరు రోజైన 30 తేదీన సాయిబాబా వారికి సహస్ర ఘటాభిషేకం జరుగుతుంది. అనంతరం సద్గురు సాయినాథ హెూమం, ఆంజనేయస్వామి హెూమం, మహా పూర్ణ హారతి నిర్వహిస్తారు. మద్యాహ్నం మహా కుంభాభిషేకం జరుగుతుంది. సాయంత్రం శ్రీ సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణం జరిపిస్తారు. సాయంత్రం సాయి బాబా వారికి సామూహిక భస్మార్చన కావిస్తారు. అనంతరం సాయిబాబాకు పల్లకి సేవ, ఊరేగింపు పూజలతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ పి. సురేందర్ గౌడ్, బి పరమేష్ కుమార్, పి వేణుగోపాల్, జనరల్ సెక్రటరీ పి రామారావు, ట్రెజరర్ ఎం మాణిక్ ప్రభు, జాయింట్ సెక్రెటరీ లు ఎం.రత్న వేలు, టి.భాస్కర్ రెడ్డి, మెంబర్స్ కె వి ఎస్ ఎల్ ఎన్ గుప్తా, కె.ఎస్.ఎన్.మూర్తి, జి.అనూప్ కుమార్, కే.శ్రీనివాస్, డి.రఘు నందన్, టి.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



నారాయణపేట జిల్లా కృష్ణ పోలీస్ స్టేషన్ పరిధిలో ముడీమల్ గ్రామానికి చెందిన ఆనంద్ పూజారి, రాయచూర్ కి చెందిన శరణబసవ అనే వ్యక్తులు తమ సెల్ ఫోన్ ను పోగొట్టుకొని కృష్ణ పోలీసుల సహాయంతో సి ఈ ఐ ఆర్ పోర్టల్ లో ఫిర్యాదు చేయగా కృష్ణ పోలీసులు ఆధునిక టెక్నాలజీ ఆధారంగా ద్వారా ఫోన్లను రికవరి చేశారు. కృష్ణ ఎస్ఐ నవీద్ శనివారం బాధితులకి మొబైల్ ఫోన్ల ను అప్పగించడం జరిగింది.

*-నారాయణపేట, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):*

# ఉపాధి కార్మికులకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ

### బిజెపి మండల అధ్యక్షుడు అంజాగౌడ్



**ముస్తాబాద్, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో బిజెపి మండల అధ్యక్షుడు మేరుగు అంజాగౌడ్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీల వివరాలు వారికీ ప్రభుత్వం అందిస్తున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. భారతదేశం ప్రజలే కాకుండా ప్రపంచ దేశాల నాయకులు మోడీ ప్రధాని అయితే బాగుంటుందని విశ్వసిస్తున్నారని ఈ సందర్భంగా అంజగౌడ్ పేర్కొన్నారు.మన అందరి భాద్యతగా మోడి ప్రభుత్వం చేపట్టిన అనేక సంక్షేమ పథకాలను వారికి వివరించి కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్న బండి సంజయ్ కుమార్ కు మీ ఆశీస్సులు అందించాలని మరోసారి బండి సంజయ్ కుమార్ కు, కమలం పువ్వుగుర్తుపై ఓటు వేయాలని కోల కృష్ణ కోరారు. ఉపాధి కార్మికులతో మాట్లాడిన అనంతరం ఎండలో పని చేసిన దాదాపు రెండు వందల మందికి చల్లని మజ్జిగ పాకెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో గూడెం సర్పంచ్ సరితా, శ్రీనివాస్ రావు,శక్తి కేంద్రం ఇన్చార్జ్ వరి వెంకటేష్,కృష్ణగౌడ్, బూత్ సభ్యులు రంజీత్, వెంకటేష్, వినయ్, నవీన్,రాకేష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఆవిర్భావ సంబరాలు

### మండల అధ్యక్షుడు సురేందర్ రావు



**ముస్తాబాద్, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు తెలంగాణ రాష్ట్ర సాధకుడు తొలి ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు నాయకత్వంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల నియోజకవర్గం శాసన సభ్యుడు కల్వకుంట్ల తారక రామారావు ఆదేశాలమేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రం పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు సురేందర్ రావు అధ్యక్షతన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాల వేసి అనంతరం పార్టీ అధ్యక్షుడు గులాబీ జెండా ఎగర వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి బిఆర్ఎస్ నాయకులు మాజీ రైతుబంధు అధ్యక్షుడు కల్వకుంట్ల గోపాల్ రావు,మాజీ ఎంపీపీ అక్కరాజు శ్రీనివాస్, ముస్తాబాద్ పట్టణ అధ్యక్షుడు నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ గాండ్ల సుమతి,వెంకట నర్సింగ రావు, చిప్పలపల్లి మాజీ సర్పంచ్ దేవయ్య,నాయకులు కంచం నర్సింలు,శీలం స్వామి, సుధాకర్, తాళ్ల రాజు,మాజీ సర్పంచ్ నల్ల నర్సయ్య,సతీష్,బిక్షపతి శెరయ్య,వెంకటేశ్వర్ రావు, విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

# నాచారంలో ఇంటింటికి బిఆర్ఎస్ ప్రచారం



**నాచారం, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సావర్కర్ నగర్, బాబా నగర్ ,హనుమాన్ నగర్, రామ్ రెడ్డి నగర్, నాచారం విలేజ్ కౌండిన్య నగర్, కుమ్మర్బస్తీలలో గడప గడపకు వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి సతీమణి రాగిడి రజిని రెడ్డి స్థానిక కార్పొరేటర్ శాంతి తో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. ఎన్నికల సమయంలో మాత్రమే కనిపించే నాయకులని నమ్మవద్దని ఎన్నికలు ఉన్నా లేకున్నా నిరంతరం ప్రజల మధ్య ఉండే నాయకులైన రాగిడి లక్ష్మారెడ్డి కారు గుర్తుపై ఓటు వేయాలని కోరారు. స్థానికంగా కార్పొరేటర్ బిఆర్ఎస్ పార్టీ నుండి ఉన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్న ఎలాంటి అభివృద్ధి పనైనా తక్షణమే చేయగలిగిన సమర్థులు కాబట్టి వారికి మద్దతు తెలిపి కారు గుర్తుపై ఓటు వేసి రాగిడి లక్ష్మారెడ్డిని పార్లమెంటుకు పంపాలని కోరారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బాబా నగర్ లో జెండా ఆవిష్కరించిన అభ్యర్థి సతీమణి రాగిడి రజిని రెడ్డి ఈ కార్యక్రమంలో నాచారం డివిజన్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ఉద్యమకారులు మహిళా నాయకులు కాలనీ సంఘాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బ్యాట్మింటన్ కోర్ట్ ని ప్రారంభించిన ఎంపీఆర్



**ఉప్పల్, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** ఉప్పల్ భాగాయత్ లో ఎలైట్ గేమర్స్ గారేజ్ అద్వర్యంలో బ్యాట్మింటన్ కోర్ట్ ని ముఖ్య అతిదిగా విచ్చేసి ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎలైట్ గామెర్స్ నిర్వాహకులు సురేష్ విజయ్ భాస్కర్, నర్సయ్య, బీమా నాయక్, ప్రభాకర్, సురేష్, విప్లవ్ రెడ్డి, రాకేష్ నాయక్, యది రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ లో బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం



**ఉప్పల్, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా శనివారం ఉప్పల్ కమాన్ వద్ద ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొని బిఆర్ఎస్ పార్టీ జెండాను ఉప్పల్ నియోజకవర్గ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ఆవిష్కరించారు. అనంతరం పార్లమెంట్ ఎన్నికలలో మల్కాజ్ గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఉప్పల్ డివిజన్ పలు కాలనీలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా కేసీఆర్ హయంలో జరిగిన సంక్షేమ కార్యక్రమాలు రాగిడి లక్ష్మారెడ్డి గెలుపుకు దోహదపడతాయని అన్నారు. స్థానికుడైన మల్కాజ్గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించి మల్కాజిగిరి పార్లమెంట్ అభివృద్ధికి పాటుపడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వేసవిలో మజ్జిగ పంపిణీ



**అంబర్ పేట, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** వేసవి కాలాన్ని పురస్కరించుకొని స్వామి వివేకానంద యువసేన అధ్యక్షుడు, న్యాయవాది దేవరుప్పల శ్రీకాంత్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంబర్ పేట ముత్యాలమ్మ దేవాలయం వద్ద ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ ఎండలు మండిపోతున్న వేల ఉపశమనం కోసం ప్రజలకు చల్లటి మజ్జిగను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. సామాజిక స్ఫూర్తితో ప్రతి ఏడాది ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువసేన సభ్యులు హరీష్, సూరజ్, పవన్, సంపత్, ఆలయ కమిటీ సభ్యులు దేవరుప్పల నరసింహ, దేవరుప్పుల వీరస్వామి, దేవరుప్పుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మి గణపతి హోమంతో లోక కళ్యాణం



**గోకవరం, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** లోక కళ్యాణార్థం లక్ష్మి గణపతి హోమం స్థానిక సీఎండీ కె ఎస్ పి వి పిన్స్ లే అవుట్ ప్రాంగణం లో నిర్వహించడం జరిగిందని విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాస రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంకష్టహర చతుర్థి పర్వదినం సందర్భంగా వేద పండితులు వల్లూరి జగన్నాధరావు శర్మ ఆధ్యర్యంలో లక్ష్మి గణపతి హోమాన్ని గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో తుల తూగుతూ ఉండాలని నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, తామర్ల రాంబాబు, ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్, భక్తులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి నిత్యావసరాలు అందజేత



**వలిగొండ, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** వలిగొండ మండల పరిధిలోని దాసిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన పత్తేపు లలిత అనారోగ్య కారణంగా మృతి చెందడం జరిగింది. వారి కుటుంబానికి దాసిరెడ్డి గూడెం తాజా మాజీ సర్పంచ్ కొమిరెల్లి సరిత సంజీవరెడ్డి వారి కుటుంబానికి 100 కేజీల బియ్యం తోపాటు నిత్యావసరాలను బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఆధ్వర్యంలో సహాయం అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో దాసిరెడ్డి గూడెం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దంతూరి నరేష్ కుమార్, కార్యదర్శి గోధుమగడ్డ మల్లారెడ్డి, అప్పిడి వెంకటరెడ్డి, బాలగోని సత్తయ్య, బాలయ్య కుటుంబ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో నీటి కట కట

### కరీంనగర్ కు బండి సంజయ్ చేసింది ఏమి లేదు

### టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు



**గంభీరావుపేట, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ పార్టీ నాలుగు నెలల కాలంలో రాష్ట్రంలో నీటి కట కట మొదలయిందని ఐదేళ్లలో కరీంనగర్ కు బండి సంజయ్ కుమార్ చేసిందేమీ లేదని టేస్కబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు విమర్శించారు. గంభీరావుపేట మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కొండూరు నాయకులతో కలిసి బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పార్టీ జెండాను ఎగరవేశారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బోయిన్ పల్లి వినోద్ కుమార్ కు మద్దతుగా మండల కేంద్రంలో నాయకులతోకలిసి ప్రచారం నిర్వహించారు. కొండూరు రవీందర్ రావు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని, రెండు ఉద్యోగాలు భర్తీ చేయలేదని దుయ్యబట్టారు. జన్ దన్ ఖాతాలు తెరిస్తే దన్ దన్ పైసలు వేస్తామని ఆ ఖాతాలో ఒక్క రూపాయి కూడా జమ చేయలేదని ఆరోపించారు. కరీంనగర్ గా గెలిచిన బండి సంజయ్ కుమార్ కరీంనగర్ నియోజకవర్గ ప్రజలకు ఏం చేశారో చెప్పాలని ప్రశ్నించారు. బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రం ఎలా ఉండేదో, నాలుగు నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఇలా తయారయిందో ప్రజలు గమనించాలని, ఆనాడు నీళ్లు విద్యుత్తు ఎలాంటి కొరత లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంటు లేక పొలాలు ఎండిపోతున్నాయని, ట్రాన్సుర్మర్లు కాలిపోతున్నాయని వరి పొలాలకు నీరు సరిపోక రైతులు ట్యాంకర్లతో నానా అవస్థలు పడుతున్నారని ఆరోపించారు. పదేండ్ల రాష్ట్ర అభివృద్ధిలో కేసీఆర్ వెంట బోయిన్ పల్లి వినోద్ కుమార్ పాత్ర చాలా ఉందని, పార్లమెంటులో ప్రశ్నించే గొంతుక ఉండాలని, అభివృద్ధికి నిధులు రావాలంటే వినోద్ కుమార్ కు ఓటేసి భారి మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగ కరుణ,మండల పార్టీ అధ్యక్షుడు పాపగారి వెంకటస్వామి, పట్టణ అధ్యక్షుడు పెద్దవేణి వెంకట్ యాదవ్, జడ్పీ కో ఆప్షన్ అహ్మద్, వైస్ ఎంపీపీ దోసల లత,నాయకులు దయాకర్ రావు, కొమిరి శెట్టి లక్ష్మణ్ వంగ సురేందర్ రెడ్డి, గంధ్యడపు రాజు,ఎడబోయిన రత్నాకర్,ఎడబోయిన రాజు,ఎగదండీ స్వామి,చెవుల మల్లేశం యాదవ్, కృష్ణమూర్తి యాదవ్,గోగు లింగం యాదవ్ నాగరాజుగౌడ్, వహీద్, బిక్షపతి, కిషన్ రావు, ఏగదండి రవి, శేఖర్ గౌడ్, హరీష్ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంబర్ పేటలో దానం ఎన్నికల ప్రచారం



**అంబర్ పేట్, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ శనివారం అంబర్ పేట డివిజన్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. మాజీ ఎంపీ వి. హనుమంతరావు, ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షుడు డాక్టర్ రోహిన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ పులి జగన్ ముదిరాజ్ లతో కలిసి ఆయన డివిజన్ లోని పటేల్ నగర్ , ప్రేమ్ నగర్, న్యూ పటేల్ నగర్ తదితర ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. దానం నాగేందర్ ఓటర్లను కలిసి చేతి గుర్తుకు ఓటు వేసి తనను ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం పటేల్ నగర్ చౌరస్తాలో జరిగిన సభలో దానం నాగేందర్, వి. హనుమంతరావు మాట్లాడుతూ సెక్యులర్ పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. పేద ప్రజల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ లు నారాయణస్వామి, రాంబాబు, ఖైరతాబాద్ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు ఉషశ్రీ, కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్ యాదవ్, గరిగంటి రమేష్, శంభుల శ్రీకాంత్ గౌడ్, షౌకత్ అలీ మహ్మద్, కోటం అనిల్ కుమార్, రఘు, సమద్, శ్రీధర్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, శ్యామ్ మహిళా నాయకులు దేవి, షహనాజ్, అర్షియా తదితరులు పాల్గొన్నారు.

## మాణిక్యాల రావును కలిసిన సెయింట్ జాన్స్ లూథరన్ సంఘం



**గోకవరం, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** ప్రతిష్టాత్మకమైన ఆంధ్ర క్రైస్తవ దైవ జ్ఞాన కళాశాల హైదరాబాద్ వారిచే ఆంధ్ర ఎవాంజెలికల్ లూథరన్ సంఘానికి, ఏ సి టి సి కళాశాలకు గత 35 సంవత్సరాలుగా జాన్ మాణిక్యాలరావు చేయుచున్న సేవలకుగాను, అనేక దేవాలయాల నిర్మాణంలోనూ విశేషంగా కృషి చేశారు. ఎంతో మందిని దేవుని సేవా పరిచర్యకు తర్ఫీదునకు పంపించడంలోను, ప్రతి గ్రామంలో దేవుని సేవకునికి గృహాలను నిర్మించడంలోనూ, కరోనా వంటి కష్టకాలంలోనూ వరదలు వంటి ఆపత్కాల కష్టకాలంలో ఎంతో మంది సేవకులను అయన ఆదుకొని అటు క్రైస్తవ సంఘానికి, సమాజానికి,నిస్వార్ధమైన సేవ జరిగించి నందుకు గాను ఏసి టిసి కళాశాల గౌరవ డాక్టరేట్ చే ఆయనను సత్కరించింది. గోకవరం మండలం గురు మండల అధ్యక్షులు ఎస్ ఆర్ కె స్టీఫెన్ తెలియజేస్తూ జాన్ మాణిక్యాలరావు అయన మనసున్న మంచి వ్యక్తి అని, వారు తండ్రి చెవల పౌల్ తూర్పుగోదావరి గోదావరి సినడ్ బిషప్ గా పనిచేసి చాలా గొప్ప సేవ చేసారని ఆ సేవను గౌరవిస్తూ తండ్రి బాటలో డా.జాన్ మాణిక్యల రావు కొనసాగిస్తూ నిస్వార్ధంగా సేవ చేయడం ద్వారా సినడ్ లో మొట్ట మొదటి గౌరవ డాక్టరేట్ పొందుకున్న ఒకే ఒక్క వ్యక్తి అని తెలిపారు. గోకవరం ఫీల్డ్ పక్షముగా అలాగే సెయింట్ జాన్స్ సంఘం గోకవరం పారిష్ తరుపున శుభాకంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో డెలిగేట్ తలారి సూరి ప్రకాష్ రావు, ట్రెజరర్ ప్రేమ్ కుమార్, పిసిసి సభ్యులు నాగారపు నాగరాజు, దోసపాటి నాగరాజు, చిరంజీవి రావు, ఫెయిత్ స్టార్స్ స్త్రీల సమాజం శుభాకాంక్షలు తెలిపారు.

## రేవంత్ రెడ్డి సమక్షంలో.. సొంత గూటికి చేరుకున్న నేతలు



**తూప్రాన్, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో గతంలో పది సంవత్సరాల కాలంపాటు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ చేసింది ఏమీ లేదని ఒరగబెట్టింది ఏమీ లేదని తూప్రాన్ మున్సిపల్ లోని ముఖ్య నాయకులు కాంగ్రెస్ హయాంలో మూడు పర్యాయాలు సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టి ప్రజల మన్నలను పొందిన నాయకుడు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరినారు. బిఆర్ఎస్ పార్టీ చేసింది ఏమీ లేదని బిజెపిలోకి చేరారు. ఆ పార్టీలో గుర్తింపు లేక తిరిగి సొంతగూటికి చేరుకున్న మాజీ సర్పంచ్ రామునిగారి వీర్ కుమార్ గౌడ్. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి ఏకంగా ముఖ్యమంత్రి వద్దకు వెళ్లి వారి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. వీరితోపాటు గతంలో కాంగ్రెస్ లో ఉన్న కొంతమంది నాయకులు బిఆర్ఎస్ నాయకులు మాజీ వార్డ్ మెంబర్లు అల్లాపురం సిద్ధిరాములు, బొల్లు వెంకటేష్, డిసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ నంద్యాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరినారు. వీరిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, పార్టీ అధ్యక్షులు పల్లెర్ల రవీందర్ గుప్తా, యూత్ అధ్యక్షులు నాగరాజు గౌడ్, మామిండ్ల కృష్ణ, కౌన్సిలర్ శ్రీశైలం గౌడ్, పాల్గొన్నారు.

# ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



### ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీదేవి

**దేవరుప్పుల, ఎప్రిల్ 27 (నిఘా న్యూస్):** దేవరుప్పుల మండలం సింగరాజు పల్లి గ్రామం అంగన్వాడి కేంద్రంలో శనివారం గ్రాడ్యుయేషన్ డే, ఈసిసిఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఐదేళ్లు పూర్తి చేసుకున్న చిన్నారులకు అంగన్వాడీ సెంటర్లలో నిర్వహిస్తున్న ప్రీస్కూల్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు అందరిని ఆకట్టు కుంటున్నాయి. కాగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా పిల్లల్లో దాగి ఉన్న భయం తొలిగిపోనుంది. అంగన్వాడీ సెంటర్ల నుంచి చిన్నారులు పాఠశాలలకు ప్రమోట్ అవుతున్నారని ఆయా సెంటర్లలో వారికి వీడ్కోలు కార్యక్రమాలు వినూత్నంగా నిర్వహిస్తూ అందరిని ఆకట్టుకునేల గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని సూపర్వైజర్ శ్రీదేవి అన్నారు. పిల్లలను పట్టభద్రులుగా అలకరించి సర్టిఫికెట్లు అందజేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులు తమ పిల్లలను చూసి మురిపిపోతూ సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం పిల్లలు ఆట, పాట, కథలు చెప్పి తల్లిదండ్రులను మైమరిపించారు. ఈ కార్యక్రమంలో రేణుక, శ్రీలత, మంగ, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, ప్రీ స్కూల్ పిల్లలు పిల్లల తల్లులు అంగన్వాడి ఉపాధ్యాయులు ఆయాలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కళా భారతికి వందనం



**రాజమండ్రి, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** ప్రాచీన కళలకు పూర్వ వైభవం తీసుకురావాలనే సంకల్పంతో కర్ణాటక సంగీతం,కూచిపూడి నృత్యం శిక్షణా తరగతులు నేడు ప్రారంభిస్తున్నట్లు విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళా భారతికి వందనం అనే కార్యక్రమం దాసరి ధర్మరాజు పర్యవేక్షణలో నిర్వహించడం జరుగుతుందని, బాల,బాలికలందరు ఏప్రిల్ 28న శ్రీ కనక దుర్గమ్మ వారి ఆలయంలో పూజ కార్యక్రమాలు నిర్వహించుకొని, వాసవి కళ్యాణ మండపం వరకు ర్యాలీ గా వెళ్తారని,అనంతరం వాసవి కళ్యాణ మండపంలో కర్ణాటక సంగీతం,కూచిపూడి నృత్య శిక్షణా తరగతుల ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. శిక్షణ తరగతులకు దరఖాస్తు చేస్తుకున్న విద్యార్థుల నుండి కనీస రుసుము కట్టించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప,తామర్ల రాంబాబు,ఇనకోటి బాపన్న దొర,వరసాల ప్రసాద్, వల్లూరి జగన్నాధరావు శర్మ,కూచిపూడి గురువు కోట దివాకర్,సంగీతం గురువు నెల్లిపూడి ధన లక్ష్మి,కందులు రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ విద్యార్థికి ఉస్మానియా బహుమతి




**ఉప్పల్, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** ఉస్మానియా విశ్వవిద్యాలయం 107 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జరిగిన సాంస్కృతిక పోటీలలో ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బి.ఏ.తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి మెరుగు మహేష్ తన ఏకపాత్రాభినయానికి ప్రథమ బహుమతి సాధించాడు. శుక్రవారం సాయంత్రం ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని ఠాగూర్ ఆడిటోరియం/ ప్రేక్షకాగారంలో తక్ష్- 2024 పేరుతో జరిగిన బహుమతి ప్రదానోత్సవంలో తన బహుమతిని అందుకున్నాడు. బహుమతి సాధించిన కళాశాల విద్యార్థి మెరుగు మహేష్ ను ప్రిన్సిపాల్ డా.జి.సునీత అభినందించారు. బృంద నృత్యాలు, బృందగానం పోటీలలో కూడా మెరుగైన ప్రదర్శనలు ఇవ్వడం ఆనందంగా ఉందని వారు పేర్కొన్నారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలలో మరింత ఎత్తుకు ఎదగాలని కళాశాల సాంస్కృతిక సమన్వయ కర్త జల్దా విశ్వనాథ్ కుమార్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ డా.ఎన్.రాజశ్రీ, అధ్యాపకులు డా.జి.తిరుపతయ్య, కె.గీత, డా.వి.శ్రీనివాసరావు, డా.ఆర్. చంద్రసాగర్ రావు తదితర అధ్యాపక బృందం విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

## బిజెపి నాయకుల ఇంటింటి ప్రచారం



**తూప్రాన్, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ లోనీ 15, 12వార్డులలో ఇంటింటా ప్రచారం మున్సిపల్ అధ్యక్షుడు భూమన్నగారి జానికిరామ్ గౌడ్ ఆధ్వర్యంలో చేయడం జరిగింది. మెదక్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు కు మద్దతుగా ప్రచార కార్యక్రమాన్ని కార్యకర్తలతో కలసి నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి అభ్యర్థి అయిన రఘునందన్ రావుకు కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అర్జించారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్టరీ సంపత్ గౌడ్, మధు, పోతరాజు నాగరాజు, రాకేష్, కార్తీక్, మధుసూదన్, వినయ్, శ్రీశైలం వంశీ, పాల్గొన్నారు.

## కాసానికి మద్దతుగా ఇంటింటి ప్రచారం




**బాలాపూర్, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్వాగత్ గ్రాండ్ చౌరస్తాలో పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పార్టీ జెండాను మీర్పేట్ బిఆర్ఎస్ ఆధ్యక్షుడు అర్కల కామేశ్ రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు మద్దతుగా మాజీమంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ఆదేశాలతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జిల్లేలగూడ గ్రామంలో డప్పు వాయిద్యాలతో కార్యకర్తలతో ఇంటింటికీ తిరిగి బీఆర్ఎస్ పదేళ్లలో చేసిన అభివృద్ధిని వివరిస్తూ ప్రచారం చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి, కార్పొరేటర్లు బొక్క రాజేందర్ రెడ్డి, సిద్దాల లావణ్య బీరప్ప, ధనలక్ష్మి రాజ్ కుమార్, మమత ప్రవీణ్, మేకల విజయలక్ష్మి రవీందర్ రెడ్డి, సిద్దాల పద్మ అంజయ్య, కో-ఆప్షన్ సభ్యులు జంగయ్య గౌడ్, స్నేహలత, వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేష్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు, బూత్ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, నాయకులు, యూత్ వింగ్ అధ్యక్షుడు నాగరాజు, మహిళా అధ్యక్షురాలు సునీత బాల్ రాజ్, నాయకురాళ్లు పాల్గొన్నారు.

# బీజేపీని ఓడిస్తేనే దేశ సంపదకు రక్షణ

### కూనంనేని సమక్షంలో సిపిఐలో భారీగా చేరికలు

**సుజాతనగర్, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** మండల పరిధిలోని నాయకులగూడెం, మర్రితండా, సుజాతనగర్ తదితర గ్రామాల నుంచి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు సమక్షంలో వంద కుటుంబాలవారు శనివారం సీపీఐలో చేరారు. ఈ మేరకు మండలంలోని నాయకులగూడెం, మర్రితండా గ్రామాల్లో వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో వీరు సిపిఐలో చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి కూనంనేని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశాల్లో కూనంనేని మాట్లాడుతూ మతోన్మాద, కార్పొరేట్ బీజేపీ ప్రభుత్వాన్ని గద్దెదించితేనే దేశానికి, దేశ సంపదకు రక్షణ ఏర్పడుతుందం, ప్రజాస్వామ్యం పరిరక్షించ బడుతుందని కూనంనేని అన్నారు. పదేళ్ల మోడీ నేతృత్వంలోని బిజెపి పాలన, ప్రజల సంక్షేమాన్ని గాలి కొదిలేసి కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూనే కొనసాగిందని,



రైతులు మొదలు సామాన్యప్రజలు కష్టాలతోనే కళవెళ్లదీశారని అన్నారు. మల్లి బీజేపీ గద్దెనెక్కితే దేశం అదోగతి పాలవుతుందని, విచ్చలవిడిగా ప్రజా, కార్మిక, రైతు, ఉద్యోగ చట్టాలని తీసుకువచ్చి బ్రతుకు లేకుండా చేస్తారని అన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికలను ఆయుదంగా మలుచుకొని బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు. కమ్యూనిస్టు పార్టీపై నమ్మకంతో కొత్తగూడెం నియోజకవర్గ స్థానంలో గెలిపించి చట్టసభకు పంపారని వారి నమ్మకానికి అనుగుణంగా నియోజకవర్గ అభివృద్ధికోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా తీర్చేందుకు ఎల్లవేళలా సిపిఐ సిద్ధంగా ఉంటుందని అన్నారు. సిపిఐలో చేరినవారిలో మండే నాగేశ్వర్ రావు, మండే నాగరాజరాజేశ్వరి, వీర రావు, బాలు లక్ష్మీనారాయణ, మూడు శ్రీను, శంకర్, గుగులోత్ శ్రీను, భూక్యా వినోద్ కుమార్, మూడు హస్లీ, భూక్యా చిట్టెమ్మ, బొడ్డు నాగమణి, ఎస్ కె ఎంబీ, కళావతి తదితరులు వున్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మండల నాయకులు భూక్యా దస్రు, కుమారి హన్మంతరావు, జక్కుల రాములు, తాళ్ల వెంకటేశ్వర రావు, మంగ్యా, పాదిల శ్రీనివాస్, వేల్పుల భాస్కర్, వీర్ల మల్లేష్, దండు నాగేశ్వర్ రావు, తాళ్లూరి పాపారావు, ధర్మారావు,బొడ్డు కేశవరావు, కుమారి కృష్ణ, గణేష్, కొర్ర లక్ష్మ, భూక్యా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జిల్లెల గూడలో లయన్స్ హెల్త్ క్యాంప్



**బాలాపూర్, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్, లయన్స్ క్లబ్ ఆఫ్ గీతాంజలి జిల్లెల్ గూడ, టీవీ మెడిసిటీ హాస్పిటల్స్ సంయుక్తంగా నిర్వహించిన మెగా హెల్త్ క్యాంప్ కు మంచి స్పందన వచ్చింది. సుమారు మూడు వందల మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లయన్ డిస్ట్రిక్ట్ గవర్నర్ హరి నారాయణ్ భట్టాడ్, రెండవ గవర్నర్ మహేందర్ కుమార్ రెడ్డి, రీజనల్ చైర్పర్సన్ ప్రభాకర్ రెడ్డి, జోనల్ చైర్పర్సన్ బీరం రాజేశ్వర్ రెడ్డి, లయన్స్ క్లబ్ జిల్లెల్ గూడ గీతాంజలి క్లబ్ ప్రెసిడెంట్ హరిబాబు, లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ బీరప్ప, డైరెక్టర్ శ్రీలత, డీన్ సతీష్, 16వ డివిజన్ కార్పొరేటర్ లయన్ ఏనుగుల అనీల్ కుమార్ యాదవ్, లయన్ వెంకటేష్, లయన్ కిషోర్ రెడ్డి, లయన్ వెంకట్ రెడ్డి, లార్డ్స్ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## స్వతంత్ర అభ్యర్థికి యువకుల మద్దతు



**పోలవరం, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** పోలవరం నియోజక వర్గ స్వతంత్ర అభ్యర్థి మొడియం సూర్య చంద్రరావుకి మద్దతుగా నియోజకవర్గంలో ఆయన కుటుంబ సభ్యులు,యువకులు పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. బుట్టాయి గూడెం మండలంలో కన్నా పురం,దొరమామిడి, ఎర్రపు గూడెం,గుబ్బల మామిడి,లంకలపల్లి గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి మొడియం సూర్య చంద్రరావుని గెలిపించాలని ఓటర్లను కోరుతూ ప్రచారం చేపట్టారు. ఉన్నత విద్యా వంతుడు,ప్రజా సేవకుడు,నియోజకవర్గంలో ప్రజల సమస్యలపై అవగాహన వున్న మొడియంను స్వతంత్ర అభ్యర్థిగా గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మొడియం శ్రీనివాస్ రావు,మొడియం గణేష్ మొడియం ప్రసన్న, మొడియం బేబి కుమారి,పెద్ద సంఖ్యలో యువకులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఝాన్సిరెడ్డి



**దేవరుప్పుల, ఎప్రిల్ 27 (నిఘా న్యూస్):** దేవరుప్పుల మండలం అప్పిరెడ్డిపల్లి గ్రామంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత గడ్డం సమ్మయ్య ద్వితీయ కుమారుడి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సి రెడ్డి. అనంతరం ఇటీవల రాష్ట్రపతి నుండి పద్మశ్రీ అవార్డు అందుకున్న సందర్భంగా గడ్డం సమ్మయ్యని అభినందించిన ఝాన్సిరెడ్డి. వారి వెంట మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, సీనియర్ నాయకులు కాసారపు ధర్మారెడ్డి, మోలుగూరి రమేష్, రెడ్డి రాజుల రమేష్, దావేర అనిల్ చంద్ర మౌళి, యాకన్న వెంకన్న రాజేందర్, తదితరులున్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు



**అడ్డగూడూరు, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** అడ్డగూడూరు మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దర్శనాల అంజయ్య చౌగోని సత్యం గౌడ్ నాగులపల్లి దేవగిరి, వడకాల రణధీర్ రెడ్డి,గజ్జెల్లి రవి,బాలెంల అరవింద్,దాసరి బాలరాజు బైరెడ్డి నర్సిరెడ్డి, తాళ్లపల్లి కృష్ణ, వెంపర్ల నర్సిరెడ్డి, పూజారి సైదులు, మందుల కిరణ్, అలువాల శంకర్ గూడెపు నరేష్, బాలెంల రాజు,బోనాల మహేందర్,గూడెపు సురేష్,బాలెంల నరసయ్య బాలెంల మల్లేష్,గూడెపు మహేష్, వెలిజాల సామేల్ తదితరులు పాల్గొన్నారు.

## రస రమ్య తరంగిణి నృత్య ప్రదర్శనలు



**ఉప్పల్, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం నృత్యోదయ కూచిపూడి డాన్స్ అకాడమీ వారు ప్రముఖ నాట్య గురువులు డాక్టర్ ప్రసన్న రాణి జన్మదినం పురస్కరించుకొని వారి శిష్య ప్రశిష్యులు రస రమ్య తరంగిణి నృత్య ప్రదర్శనలతో నిర్వహించారు. వినాయక కౌతం, గోవర్ధన గిరిధారి, కళింగ నర్తన, జాలరులు కురియగా, జతిస్వరం, జనుత శబ్దం, కొలువైతివారంగా సాయి, భామా కలాపం, అష్టలక్ష్మి నవదుర్గలు మొదలైన అంశాలను స్వాతి, శ్లోక, పూర్ణిక మనవి వర్ష, లక్ష్య, అక్షయ, సుస్మిత గాయత్రీ మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. ప్రముఖ నాట్య గురువులు డాక్టర్ ఎస్ పి.భారతి ముఖ్య అతిధులుగా విచ్చేసి కళాకారులను అభినందించారు.

# మనువాద బిజేపిని ఓడిద్దాం

### తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా కన్వీనర్ కాశపాక మహేష్

**వలిగొండ, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** తెలంగాణ ప్రజా ఫ్రంట్ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 28న హైదరాబాద్ లో టీపిఎఫ్ రాష్ట్ర కమిటీ నిర్వహిస్తున్న ప్రజాస్వామ్య పరిరక్షణకై జరుగుతున్న సదస్సును జయప్రదం చేయాలని కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి సలహాదారు బట్టు రామచంద్రయ్య, జిల్లా కన్వీనర్ కాశపాక మహేష్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ఇచ్చిన హామీలను చెప్పిన మాట యాదిమర్చి దేశాన్ని తీవ్ర సంక్షోభం వైపు తీసుకుపోయిందని ప్రజా వ్యతిరేకమైన నోట్ల రద్దు, జిఎస్టి తో చిన్న వ్యాపారస్తులను రైతులను కార్మిక పేద ప్రజలను మరింత పెదరికంలోకి నెట్టిందని దేశంలో ఉన్న అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేసి అంబానీ అధాని టాటా బిర్లాలకు అప్పచెప్పి పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తూ సంపన్నుల ఆస్తులు పెంచుతుందని దీనికి వ్యతిరేకంగా పోరాడుతున్న కార్మిక, ప్రజా సంఘాల నాయకులను అక్రమంగా అణిచివేస్తూ దేశంలో ఉన్న సమస్యలను పక్కన పెట్టి మత ఘర్షణలను లేపి ప్రజలను సంఘటితం కాకుండా పోరాటాల నుండి పక్కదారి పట్టిస్తుందని ఈ సందర్భంలో దేశంలో తనకు వ్యతిరేకంగా పోరాడుతున్న ప్రజలపై ప్రజాస్వామిక వాదులపై ప్రజాసంఘాల నాయకులపై కక్షపూరితంగా అక్రమంగా ఎన్



ఐఎ, ఉపా, రాజద్రోహం కేసులు పెట్టి జైల్లో పెడుతూ రాజ్యాంగ విరుద్ధంగా ఈడి, సిబిఐని తమ స్వార్థానికి వాడుకొని విపక్ష పార్టీలను భయభ్రాంతులకు గురిచేస్తుంది ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ప్రజలు, బుద్ధిజీవులు, ప్రజాస్వామిక వాదులు, దేశ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ కావలి యాదయ్య, రాసాల బాలస్వామి నంగునూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ దేవాలయంలో కార్పొరేటర్ పూజలు



**రామంతపూర్, ఏప్రిల్ 27(నిఘా న్యూస్):** రామంతపూర్ నెహ్రు నగర్ బద్ది పోచమ్మ ఆలయంలో గత మూడు రోజుల నుండి విగ్రహాల ప్రతిష్ట గణపతి శివుడు, నంది సూర్య భగవానుడు, అమ్మవారు, నాగదేవత, సుబ్రహ్మణ్యం స్వామి, పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం బద్ది పోచమ్మ దేవాలయం నెహ్రు నగర్ కమిటి సభ్యుల ఆధ్వర్యంలో జరిగినది. శనివారం కొత్తగా ప్రతిష్ఠించబడ్డ విగ్రహాలను రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి దంపతులు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ముత్తినేని జగదీష్, తుటు నరసింహ తాళ్ల బాలకృష్ణ గౌడ్, కొంపల్లి ఉపేందర్, బొడ్డుపల్లి ముత్యాలు, సంకూరి కుమారస్వామి తదితరులు పాల్గొని దర్శించుకున్నారు.

# సీతానగరంలో వైసిపి బైక్ ర్యాలీ

**కోరుకొండ, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** ప్రజా సంక్షేమ పాలనకు ప్రజల మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని తూర్పుగోదావరి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజానగరం శాసనసభ్యులు జక్కంపూడి రాజా పేర్కొన్నారు. శనివారం సీతానగరం మండలంలో రఘుదేవపురం, రాపాక నల్లగొండ గ్రామాలలో ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ప్రజలు బ్రహ్మరథం పడుతూ హారతులు ఇచ్చారు. వైఎస్ఆర్సిపి చేసిన అభివృద్ధి ని తెలియపరుస్తూ మన ఎన్నికల గుర్తు సీలింగ్ ఫ్యాన్ పై ఓటు వేయాలని కోరుతూ ఎమ్మెల్యే రాజా ఎన్నికల ప్రచారం కొనసాగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ 2014 నుంచి అధికారంలో ఉన్న టిడిపి ప్రభుత్వ హయంలో అభివృద్ధి శూన్యమని దోపిడీలో మిన్నగా నిలిచిందన్నారు. చంద్రబాబు హామీలను నమ్మిన ప్రజలకు మొండి చెయ్యి చూపడం జరిగిందన్నారు. వైఎస్ఆర్సిపి అధికారం చేపట్టిన తక్షణమే రాష్ట్ర ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నవరత్నాల పథకాలు అమలు చేయడమే గాక ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి ఆర్థిక పరిపుష్టి కల్పించారన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన నాటి నుండి సీతానగరం మండలంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని ఇప్పటికే 104 కోట్ల



రూపాయలతో కాదేరూ చిన్న కొండేపూడి రోడ్డు నిర్మాణ పనులు పూర్తయి ప్రజలు అందుబాటులోకి రావడం జరిగిందన్నారు. ఎన్నికల రోజు ఎప్పుడు వస్తుందా అని సీలింగ్ ఫ్యాన్ పై ఓటు వేసి దుష్ట త్రయం ప్రతిపక్ష పార్టీలను ఏప్పుడు తరిమికొడదామా అని ప్రజలు ఎదురు చూస్తున్నారని జక్కంపూడి రాజా అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,అభిమానులు భారీ స్థాయిలో పాల్గొన్నారు.

## కూటమి అభ్యర్థికి సీతమ్మరాజు మద్దతు



**విశాఖపట్నం, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** విశాఖ దక్షిణ నియోజకవర్గంలో విశేష ప్రజాదరణ కలిగిన సీనియర్ నేత సీతమ్మరాజు సుధాకర్ రాకతో టీడీపీ బీజేపీ బలపరిచిన జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ గెలుపు ఖాయం అయిందని విశాఖ టిడిపి పార్లమెంట్ పార్టీ ఉపాధ్యక్షుడు చిల్లారి డాక్టర్ చక్రవర్తి అన్నారు. శనివారం సీతమ్మరాజు సుధాకర్ ను విశాఖ టిడిపి పార్లమెంట్ పార్టీ ఉపాధ్యక్షుడు చక్రవర్తిని తిరుమల దేవిచక్రవర్తి దంపతులు సత్కరించారు.

# క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి

**బాలాపూర్, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** క్రమశిక్షణతో అంకితభావంతో కఠోర సాధన చేసి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రభుత్వ పాఠశాల క్రీడాకారులు రాణించాలని జడ్పిహెచ్ఎస్ బడంగ్పేట్ ప్రధానోపా ధ్యాయులు కొరని అర్జున్ అన్నారు. రంగారెడ్డి జిల్లా కేంద్రంలోని సరూర్ నగర్ ప్రధాన అథ్లెటిక్ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి మిడిల్ ,లాంగ్ డిస్టెన్స్ రన్నింగ్ లో జెడ్ పి హెచ్ ఎస్ బడంగ్ పేటకు చెందిన



ఇద్దరు విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారని అన్నారు. ఈనెల 28వ తేదీన సూర్యపేట జిల్లాలోని ఎస్వీ డిగ్రీ కాలేజీలో జరిగే రాష్ట్రస్థాయి మిడిల్, లాంగ్ డిస్టెన్స్ రన్నింగ్ పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలకు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థిని కె భాగ్యశ్రీ 100 మీటర్ల పరుగులో, 16 సంవత్సరాల బాలికల విభాగంలో, ఎనిమిదో తరగతికి చెందిన పి త్రివేణి 400 మీటర్ల పరుగు 16 సంవత్సరాల బాలికల విభాగంలో ఎంపికయ్యారని తెలిపారు. ఎంపికైన క్రీడాకారులకు క్రీడా దుస్తులు పాఠశాల తరపున పంపిణీ చేశారు. విద్యార్థుల ఎంపిక పట్ల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులు, సీనియర్ క్రీడాకారులు అభినందనలు తెలిపారు.

## తల్లాడలో చెక్ పోస్ట్ తనిఖీ

### వాహనాలను తనిఖీచేసిన సీఐ



**తల్లాడ, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** దేశవ్యాప్తంగా పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున తల్లాడలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కల్లూరుకు వెళ్లే రోడ్డులో చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శనివారం ఆ చెక్ పోస్ట్ ను వైరా సర్కిల్ ఇన్స్పెక్టర్ సునావత్ సాగర్ పరిశీలించారు. అనంతరం ఆయన వాహనాలను తనిఖీ చేశారు. వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. సిఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పత్రాలు కలిగి ఉండాలని, ఎన్నికల నిబంధనలు పాటించాలని సూచించారు. అక్రమంగా మద్యం, నగదును తరలిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు ఎస్సైలు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# గౌడవెల్లిలో బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

### ప్రచారంలో పాల్గొన్న రాగిడి రజిని రెడ్డి

**మేడ్చల్, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** మల్కాజ్ గిరి పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు బ్రమ్మరదం పడుతున్నారని మల్కాజ్ గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మామారెడ్డి సతీమణి రాగిడి రజిని లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం మేడ్చల్ మండలం గౌడవెల్లి రాజ బొల్లారం గ్రామాలలో నిర్వహించిన ప్రచారంలో మల్కాజ్ గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మామారెడ్డి సతీమణి రాగిడి రజిని లక్ష్మారెడ్డి




పాల్గొన్నారు. ఈ ప్రచారం నీకు తెలుగు రాగిడి రజిని లక్ష్మారెడ్డికి ప్రజలు బ్రహ్మరథం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో మల్కాజ్గిరి నుండి భారీ మెజారిటీతో రాగిడి లక్ష్మారెడ్డి గెలువబోతున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రానికి కాంగ్రెస్, బిజెపి చేసింది ఏమీ లేదని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ఎందుకు ఓటు వేసామోనని ప్రజలు మండిపడుతున్నారన్నారు. కేంద్రంలో పాలిస్తున్న బిజెపి ప్రభుత్వానికి తెలంగాణపై ప్రేమ లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మండల ఎంపీపీ రజిత రాజ మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ వెంకటేశం, మేడ్చల్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయానంద్ యాదవ్, మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ రాజు, ప్రధాన కార్యదర్శి సుదర్శన్, మేడ్చల్ పిఎసిఎస్ చైర్మన్ రణదీప్ రెడ్డి, గౌడవెల్లి గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు జగన్ రెడ్డి, సదానంద్ గౌడ్, రిషితా రెడ్డి, రఘుపతి రెడ్డి, మాజీ వార్డు సభ్యులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## మేడిపల్లిలో బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం




**మేడిపల్లి, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** బీఆర్ఎస్ పార్టీ 23వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పిర్జదిగూడ 25వ డివిజన్ లో స్థానిక కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మల్కాజిగిరి పార్లమెంట్ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా ఇంటిఇంటి ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్ష కార్యదర్శులు వివిధ డివిజన్ల అధ్యక్షులు కార్యదర్శులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, పెద్దలు, మహిళలు, పార్టీ శ్రేణులు, యువకులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



నారాయణ పేట జిల్లా ఊట్కూర్ మండల కేంద్రంలోని పగిడిమర్రి గ్రామంలో శనివారం కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడు ఎండి అలవాదిన్ అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందారు. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సంతాపం తెలిపారు. ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ ఎమ్మెల్యేతో పాటు ఊట్కూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు విగ్నేశ్వర్ రెడ్డి కావలి తయప్ప తదితరులు పాల్గొన్నారు.

*-నారాయణ పేట, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):*

## క్రీడలతోనే అంతర్జాతీయ గుర్తింపు

### కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి



**కాచిగూడ, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యంతో పాటు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు వస్తుందని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి అన్నారు. కాచిగూడ కు కరాటే మాస్టర్ డాక్టర్ జిఎస్ గోపాల్ రెడ్డి 20 సెకండ్లలో 14 కిక్ లతో 24 నాపరాళ్లను పగులగొట్టి ఒకేసారి 24 వరల్డ్ రికార్డ్స్ సాధించారు. వరల్డ్ రికార్డ్స్ సాధించిన సందర్భంగా శనివారం మాస్టర్ గోపాల్ రెడ్డి శనివారం ఉదయం కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి, కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్ లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాస్టర్ గోపాల్ రెడ్డిని కేంద్రమంత్రి అభినందించి ఘనంగా సత్కరించారు. అనంతరం కేంద్రమంత్రి మాట్లాడుతూ క్రీడల్లో సంపూర్ణ ఆరోగ్యంతో పాటు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు, ఉపాధి దొరుకుతుందని చెప్పారు.

## సొంత గూటికి మహమ్మద్ ముస్తఫా అలీ



**అంబర్ పేట, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** కాచిగూడ డివిజన్ కు చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మహమ్మద్ ముస్తఫా అలీ కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి ఎమ్మెల్యే దానం నాగేందర్ సమక్షంలో ఆయన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా దానం నాగేందర్ ఆయనకు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. గతంలో కాంగ్రెస్ పార్టీలో క్రియాశీల కార్యకర్తగా ఉన్న మహమ్మద్ ముస్తఫా అలీ బిఆర్ఎస్ పార్టీలోకి వెళ్లి తిరిగి సొంత గూటికి చేరుకోవడంతో డివిజన్ కాంగ్రెస్ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

## విశ్వకర్మ జర్నలిస్టుల నూతన కార్యవర్గం



**వలిగొండ, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ కేంద్రంలో శనివారం విశ్వకర్మ జర్నలిస్టు సంఘం జిల్లా కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన మిత్రుడు పి.లక్ష్మీనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు కూరెళ్ళ మల్లేష్ ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ శానూర్ బాబా. అనంతరం వారు మాట్లాడుతూ విశ్వకర్మ జర్నలిస్టుల సమస్యలపై పోరాటం చేయాలని ప్రభుత్వ నుండి రావాల్సిన పథకాల ద్వారా స్కీముల ద్వారా విశ్వకర్మ జర్నలిస్టులకు అందించే విధంగా కృషి చేయాలని కోరారు. విశ్వకర్మ జర్నలిస్టులకు తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోపరాజు వెంకన్న, దాత్రాక్ దయాకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు గట్టిగప్పుల శ్రీనివాస్ టీజేయూ సభ్యులు గడ్డమీ సత్యనారాయణ శివ తదితరులు పాల్గొన్నారు.

## జూలూరుపాడులో కాంగ్రెస్ ప్రచారం



**కారేపల్లి, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** కారేపల్లి మండల పరిధిలోని జూలూరుపాడు మండలంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామ సాయం రఘురామిరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఎన్నికల ప్రచారం శనివారం ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొని రామ సాయం రఘురాం రెడ్డి గెలుపును కాంక్షిస్తూ మండల వ్యాప్తంగా అనేక గ్రామాలలో ప్రచార రథం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు మండల నాయకులు పాల్గొన్నారు.

తెలంగాణ గాంధీ కేసీఆర్..

# అమలు కానీ హామీలిచ్చి ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్

### ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

### ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



**సంగారెడ్డి, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అలుపు ఎరుగని పోరాటం చేసిన వ్యక్తి తెలంగాణ రాష్ట్ర మరో గాంధీ కేసీఆర్ అని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. శనివారం బిఆర్ఎస్ పార్టీ 23 వ ఆవిర్భావ దినోత్సవం జిల్లా పార్టీ కార్యాలయంలో జెండా ఎగురవేసి ఘనంఘా జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా తెలంగాణ సాధించారని పేర్కొన్నారు. సాధించిన తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కిందని తెలిపారు. ప్రపంచ దేశాలు సైతం కేసీఆర్ పాలనను అభినందించాయని అన్నారు. 9 ఎండ్ల పాలనలో ప్రజలు ఏనాడు ఇబ్బందులు పడలేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చి ఐదు నెలలు గడిచినా ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చడం లేదనీ అన్నారు. తొండి మాటలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన చేస్తూ కాలయాపన చేస్తున్నారని అన్నారు. ప్రజల కిచ్చిన హామీలు అమలు చేయకుండా దేవుళ్ళ పై ప్రమాణాలు చేస్తున్నారని అన్నారు. ఆగస్టు 15 లోపు రైతులకు రుణమాఫీ చేస్తామని మరో కొత్త నాటకం మొదలు పెట్టారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసాలకు కేరాఫ్



నిలుస్తోందని తెలిపారు. ప్రజల పక్షాన బి ఆర్ ఎస్ పార్టీ పోరాటం చేస్తే అవాకులు చవాకులు మాట్లాడు తున్నరానీ పేర్కొన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు కావాలంటే బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ ఎన్నికల్లో అబద్దల కాంగ్రెస్ బొంధ పెట్టడం ఖాయమని అన్నారు. రాష్ట్రంలో కరెంట్ నీళ్ల గోసలు మళ్ళీ మొదలయ్యాయని పేర్కొన్నారు. కళ్యాణ లక్ష్మీ తులం బంగారం 4 వేల పెన్షన్లు పంటలకు 500 బోనస్ కల్పించడం లేదనీ అన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం రైతుల సంక్షేమం కోసం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బుచ్చిరెడ్డి నరహరి రెడ్డి మామిళ్ల రాజేందర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ నర్సింలు మధుసూదన్ రెడ్డి మందుల వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అక్కడ నీళ్లు రావాలంటే ట్యూబ్ చుట్టాల్సిందే

### బిల్లుల కోసం అధికారుల అడ్డగోలు పనులు

**కరీంనగర్ రూరల్, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** ఎండాకాలం వచ్చిందంటే చాలు ప్రతి గ్రామంలో నీరు అడుగంటుతుంది. మూలకు పడ్డ బోర్లు కూడా రిపేర్ చేయాల్సిందే. అయితే ఆ గ్రామంలో మాత్రం బోర్ రిపేర్ లకు సైకిల్ ట్యూబ్ లను వాడుతున్నారు. వివరాల్లోకి వెళితే కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడ్ గ్రామంలో వేసవి ప్రతాపంతో నీటి సమస్య తీవ్రంగా ఉంది. దీంతో గ్రామంలోని చెడిపోయిన చేతిపంపు (హ్యాండ్ బోర్)లను గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో రిపేర్ చేయిస్తున్నారు. ఇందులో భాగంగా చిలుము పట్టి రంధ్రాలు పడి చెడిపోయిన బోర్ పైపులను తొలగించి కొత్తవి వేయాల్సి ఉండగా పాత పైపులకే సైకిల్ ట్యూబ్ లతో తాత్కాలిక మరమ్మతులు చేసి బిగించడంతో బోర్ ల నుండి నీళ్లు రావడం లేదని కాలనీ వాసులు వాపోతున్నారు. గ్రామపంచాయతీలో నిధులు ఉన్నప్పటికీ పాత బోర్ లను ఇలా రిపేర్ చేయిస్తూ కొత్త పైపులు వేసినట్టు బిల్లులు పెట్టుకుంటున్నారని దీంతో ప్రజల సొమ్ము దుర్వినియోగం అవుతుందని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు. ఇకనైనా సంబంధిత





అధికారులు చొరవ తీసుకుని చెడిపోయిన పైపుల స్థానంలో కొత్త బోర్ పైపులను బిగించాలని గ్రామస్తులు కోరారు.



భారత రాష్ట్ర సమితి పార్టీ 23వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్ లో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రామిడి రామిరెడ్డి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యమంలో 28వ డివిజన్ కార్పొరేటర్ బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ అర్జున్, కార్పొరేటర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

*-బాలాపూర్, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):*

# రాజేంద్రనగర్ లో.. ఖాళీ అవనున్న కారు పార్టీ



- **రంజిత్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామని ప్రకటన**
- **త్వరలో కాంగ్రెస్ కండువా కప్పుకోనున్న 500 కార్యకర్తలు**

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** రాజేంద్రగనర్ డివిజన్ పార్టీ ప్రధాన కార్యదర్శి, సీనియర్ నాయకులు పలుగుచెరువు మహేష్ రాజీనామా చేశారు. ఈ మేరకు శనివారం ఆయన మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. గత మూడు పర్యాయాలు బీఆర్ఎస్ పార్టీకి పని చేసినట్టు చెప్పారు. 2016 నుంచి 2020 వరకు వార్డు సభ్యురాలుగా తమ కుటుంబం నుంచి సేవ అందించినట్టు వివరించారు. 15 ఏండ్లుగా బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం మేరకు ఎంతో కృషి చేసినట్టు చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ ప్రొత్సాహం, సహకారంతో రాజకీయంగా సేవ చేసినట్టు వెల్లడించారు. ప్రస్తుతం దేశ, రాష్ట్రవ్యాప్తంగా నెలకొన్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో దేశంలో మతతత్వ శక్తులను కట్టడి చేయాలంటే కాంగ్రెస్ తో కలసి నడవాలని నిర్ణయించుకున్నట్టు తెలిపారు. మతతత్వ బీజేపీని కట్టడి చేసే శక్తి కేవలం కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందని అన్నారు. సెక్యూలర్ పార్టీ కాంగ్రెస్ కు దళితులు, క్రిస్టియన్స్, మైనారిటీలు, వెనకబడినవర్గాల ప్రజలు అండగా నిలిచి మతోన్మాద బీజేపీ పార్టీని ఓడించాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి కష్టపడి ప్రభుత్వం ఏర్పాటు చేశారని ఆయన నాయకత్వంలో పని చేయాలని తాము సామూహిక నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. ప్రజా నాయకుడు చేవెళ్ళ ఎంపీ రంజిత్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీలో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. తమ రాజీనామా పత్రాన్ని బీఆర్ఎస్ పార్టీ అధిష్టానానికి పంపించినట్టు మహేష్ చెప్పారు. త్వరలో 500 మందితో కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నట్టు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనుముల జాన్ పాల్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సమక్షంలో..

### కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న యంజాల



**మనోహరాబాద్, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** మనోహరాబాద్ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు బిఆర్ఎస్ నాయకుడు యంజాల సుధాకర్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో మాది ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సుధాకర్ రెడ్డి గతంలో కాంగ్రెస్ పార్టీలో చురుకైన వ్యక్తిగా పనిచేశారు. ప్రభుత్వాలు మారడంతో బిఆర్ ఎస్ లో చేరి రైతు సమన్వయ సమితి అధ్యక్షులుగా పనిచేశారు. నర్సారెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం తీసుకున్నారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ లో చేరడంపై ఆనందం వ్యక్తం చేస్తూ సొంత గూటికి వచ్చినట్లుగా సంతోషంగా ఉందని మనోహరాబాద్ తూప్రాన్ మండలాలలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## కూటమి అభ్యర్థి బత్తుల ఇంటింటి ప్రచారం



**కోరుకొండ, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** రానున్న ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా జనసేన పార్టీ ఆశయాలు సిద్దాంతాలు ప్రజలకు చేరువచేస్తూ రాజానగరం నియోజకవర్గంలో సీతానగరం మండలం చిన్నకొండెపూడి గ్రామంలో ఉదయం నుండి ఉధృతంగా సాగుతున్న ఎన్నికల ప్రచారం. మండుటెండను సైతం లెక్క చేయకుండా ప్రతీ ఇంటికీ తిరుగుతూ ప్రతీ ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూప్రజా పరిపాలన తీసుకురావడానికి మన ఆశలకు, ఆకాంక్షలకు వారధి రాజానగరం నియోజకవర్గం అభివృద్ధి చెందడానికి జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీలు బలపరచిన ఎమ్మెల్యే అభ్యర్థి బత్తుల బలరామకృష్ణని అఖండ మెజారిటీతో గెలిపించండని అభ్యర్థించిన రాజానగరం నియోజకవర్గం బిజెపి పార్టీ ఇంచార్జ్ నీరుకొండ వీరన్న చౌదరి నా సేన కోసం నా వంతు కమిటీ మెంబెర్ బత్తుల వెంకటలక్ష్మి. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు జనసైనికులు కార్యకర్తలు వీరమహిళలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సిపిఎం అభ్యర్థికి అవకాశం ఇవ్వండి

**వలిగొండ, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం సిపిఎం భువనగిరి పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్న ప్రజల మనిషి ఎండి జహంగీర్ కు ఒక అవకాశం ఇచ్చి గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శనివారం మండల పరిధిలోని మొగిలిపాక గ్రామంలో సిపిఎం అభ్యర్థి జహంగీర్ గెలుపును కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తున్న జహంగీర్ కు ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించాలని కోరారు. భువనగిరి పార్లమెంట్ ఏర్పడిన తర్వాత రెండుసార్లు కాంగ్రెస్, ఒకసారి బిఆర్ఎస్ పార్టీకి అవకాశం ఇస్తే ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేయకుండా వాళ్ల పదవులను, వ్యాపారాలను పెంచుకునేందుకు ప్రయత్నించారని ఈ ప్రాంతంలో రైతాంగానికి సాగునీరు అందించే బునాది గాని కాలువను పూర్తి చేయలేక పోయారని విమర్శించారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో జహంగీర్ యొక్క సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తే రైతాంగ సమస్యలు పరిష్కారం చేసేందుకు పోరాడుతారని బునాది గాని



కాలువను పూర్తి చేసి ఈ ప్రాంత రైతాంగానికి మూసి మురుగునీరు కాకుండా గోదావరి జలాలను సాగునీరుగా అందిస్తారని తెలిపారు ప్రజలందరూ ఒక్కసారి ఆలోచించి ఈ ఎన్నికల్లో జహంగీర్ ను ఎంపీగా గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, జిల్లా నాయకులు మామిడి వెంకటరెడ్డి, సిపిఎం మండల కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్ మొగిలిపాక గోపాల్, దొడ్డి భిక్షపతి, సిపిఎం శాఖ కార్యదర్శి గుండెపురి నరసింహ సిపిఎం సీనియర్ నాయకులు జక్కా రాఘవరెడ్డి మొగిలి పాక జహంగీర్ ఎస్ఎఫ్ఐ నాయకులు వేముల జ్యోతిబసు తదితరులు పాల్గొన్నారు.


# ఫెర్రి రేవులో ప్రయాణికుల ఇక్కట్లు

**పోలవరం, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** పోలవరం మండలంలో పోలవరం నుండి పురుషోత్తపట్నం నకు గోదావరి రేవు దాటి లాంచీలో ప్రయాణించే ప్రయాణికులకు కనీస సౌకర్యాలు లేవని ప్రయాణికులు వాపోతున్నారు. నిత్యం పోలవరం నుండి పురుషోత్తపట్నం వరకు లాంచీలో వేలాది మంది మంది ప్రయాణికులు ప్రయాణాలు సాగిస్తున్నారు. అసలే విపరీతంగా పెరుగుతున్న ఎండలలో ప్రయాణాలు చేస్తున్న మహిళలు, వృద్ధులు, పిల్లలు రేవు వద్ద సేద తీర్చుకోడానికి చలువ పందిర్లు, త్రాగడానికి మంచినీళ్లు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రేవు దాటించడానికి వచ్చే వాహనాలు సైతం ఎండ తీవ్రతకు పాడై పోతున్నాయని ప్రయాణికులు గగ్గోలు పెడుతున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. ఈ సంవత్సరం రేవు పాట పోలవరం నుండి తూర్పు గోదావరి జిల్లా శీతానగరంలో నిర్వహించవలసి ఉండగా మాకేమీ సంబంధంలేదనిపోలవరంమండలపరిషత్అధికారులు చెబుతున్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున రేవు పాట ఇంకా నిర్వహించలేదని,



రేవు పాట నిర్వహించాక తమ భాధ్యత అని శీతానగరం అధికారులు చెబుతున్నారు. ఏదిఏమైనా మధ్యలో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇంతాజరుగుతున్నా రేవు పాటదారుడు తనవ్యాపారంతను చక్కగా చేసుకుంటున్నాడని, అధికారుల అండదండలతో ప్రయాణికుల సదుపాయాలపై దృష్టి పెట్టడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.

## ట్రాఫిక్ సిబ్బందికి కళ్ల అద్దాల పంపిణీ



**ఖమ్మం, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి చలువ కళ్ల అద్దాలు (కూలింగ్ గ్లాసెస్) ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అందజేశారు. రోజు రోజుకు పెరుగుతున్న ఎండ తీవ్రత దృష్టిలో పెట్టుకొని హైదరాబాదు కు చెందిన వై పి ఎస్ హాస్పిటల్ డాక్టర్ యాకుబ్ పాషా షేక్ వితరణ గా అందజేసిన చలువ అద్దాలను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతుల మీదుగా అందజేశారు. మండుతున్న ఎండలో డ్యూటీ చేస్తున్న ట్రాఫిక్ సిబ్బంది ఇబ్బందులు తలెత్తకుండా ముందు జాగ్రత్తగా కూలింగ్ గ్లాసెస్ ఉపయోగించుకో వాలని పోలీస్ కమిషనర్ సూచించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు, ట్రాఫిక్ సీఐ మోహన్ బాబు, ఎస్సైలు రవి, సాగర్ పాటు ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అనంతగిరి మండల పరిధిలోని తెల్ల బండ తండ గ్రామంలో భూక్య ప్రవీణ్ వివాహ వేడుకలో పాల్గొని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ముసుకు శ్రీనివాస్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోత్ బాబు వెంకటయ్య. సైదా తదితరులు పాల్గొన్నారు.

-అనంతగిరి, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):

## బీజేపీతోనే బీసీలకు న్యాయం

### బీజేపీ ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్?రావు



**ఖమ్మం, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** దేశంలో బీజేపీతోనే బీసీలకు న్యాయం జరుగుతుందని, ఒక బీసీ ప్రధానిగా మోడీ బీసీలకు న్యాయం చేస్తాడని ఆ పార్టీ ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్?రావు ఆశాభావం వ్యక్తం చేశారు. ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు వీరు గౌడ్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన బీసీ సన్నాహక సదస్సుకు ఆయన హాజరై మాట్లాడారు. బీసీల ఐక్యతతోనే దేశం అభివృద్ధి చెందుతుందని,దేశ ప్రధాని బీసీ కావడం గర్వకారణం అన్నారు. మోడీ 10 సంవత్సరాల్లో దేశాన్ని ఎంతో అభివృద్ధి చేశారని, ఖమ్మం పార్లమెంటును గెలిపించి మోడీకి గిఫ్టుగా ఇస్తే దేశ చరిత్రలో ఖమ్మం చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి విజయ రామారావు, ఓబీసీ రాష్ట్ర కన్వీనర్ శ్రీనివాస్, భాను ప్రకాష్, రేఖ సత్యనారాయణ, జ్వాలా నరసింహారావు, రుద్ర మాధవ్, బోయినపల్లి చంద్రశేఖర్, సుధాకర్, అల్లిక అంజయ్య, సరస్వతి తదితరులు ఉన్నారు.

## ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**ముస్తాబాద్, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడూరు గ్రామానికి చెందిన చెక్కపల్లి నర్సింలు (45) అనునతడు తాగుడుకు బానిసై ప్రతిరోజు తాగడం వలన తన భార్య వదిలిపెట్టి పిల్లలను తీసుకొని వెళ్ళిపోయిందని మనస్థాపంతో ఉరి వేసుకొని చనిపోయాడు. భార్య వదిలిపెట్టి పోయిందనే మనస్థాపంతో ఇంకా ఎక్కువ తాగుతూ భార్య రావటం లేదని బాధపడుతూ ఉండేవాడని గత శనివారం మధ్యాహ్నం ఒంటిగంటకు తన అన్న ఇంటి నుంచి దుర్వాసన రావడంతో ఇంట్లోకి వెళ్లి చూసేసరికి ఇంట్లో ఫ్యానుకు ఉరి పెట్టుకొని చనిపోయినాడని మృతుని తమ్ముడు చెక్కపల్లి బాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ముస్తాబాద్ ఎస్సై శేఖర్ రెడ్డి తెలిపారు.

## బిఆర్ఎస్ జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



**సైనిక్ పురి, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** భారత రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఏఎస్ రావు నగర్ డివిజన్ టి ఎస్ ఐ ఐ సి కాలనీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజ్గిరి పార్లమెంట్ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, ఏఎస్ రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ శిరీష సోమశేఖర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు కాసం మైపాల్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.అనంతరం ప్రచార కార్యక్రమంలో పాల్గొని కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# స్థానిక సమస్యలు.. అభివృద్ధిపై చర్చించని అభ్యర్థుల ప్రచారం

- సికింద్రాబాద్ పరిధిలో అభివృద్ధిపై అభ్యర్థుల వైఖరి ప్రకటించాలన్న ప్రజలు
- ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో ఆశీర్వదించండని అడుగుతున్న అభ్యర్థులు



**అంబర్ పేట, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** లోక్ సభ ఎన్నికలకు ఇంకా 17 రోజులే గడువు ఉండడంతో సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ నుండి పోటీ చేస్తున్న ప్రధాన పార్టీల అభ్యర్థులు ఎన్నికల ప్రచారంపైనే పూర్తిస్థాయిలో దృష్టి సారించారు. శుక్రవారంతో నామినేషన్ల గడువు ముగియడంతో అభ్యర్థులు ఇంకా ఎన్నికల ప్రచారంలో మునిగిపోయారు. ప్రతి క్షణం లెక్కబెట్టుకుంటూ ఫుల్ టైం అభ్యర్థులు ఓటర్ల కోసమే కేటాయిస్తున్నారు.ప్రతి ఓటు కీలకం కావడంతో ఓటర్ల మధ్యనే ఎక్కువగా ఉండేలా ప్లాన్ చేసుకుంటున్నారు. పోలింగ్ నాటికి పార్ల మెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలోని అన్ని బస్తీలు, కాలనీలను సందర్శించేలా వారు రూట్ మ్యాప్ తయారు చేసుకున్నారు.బిఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్, కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్, బిజెపి అభ్యర్థి కిషన్ రెడ్డిలు డివిజన్ల వారిగా ముమ్మర ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను కలుసుకుంటున్నారు. అదేవిధంగా పార్టీ నాయకులు కార్యకర్తలు, కుల సంఘాల నాయకులతో ప్రత్యేకంగా అభ్యర్థులు సమావేశం అవుతూ మద్దతు కూడగడుతున్నారు. లంచ్ బ్రేక్ సమయంలో అభ్యర్థులు స్థానిక లీడర్లు, కేడర్ తో సమావేశం అవుతున్నారు. ఆయా డివిజన్లలో పార్టీ పరిస్థితుల పై చర్చించి, తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు, సలహాలు ఇస్తున్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారాల్లో భాగంగా ప్రధాన పార్టీల అభ్యర్థులు ఒకరిపై ఒకరు సవాళ్లు.. ప్రతి సవాళ్లు చేసుకుంటున్నారు.మా హయాంలోనే అభివృద్ధి జరిగిందని ఒకరు.. మేమే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామని ఇంకొకరు గొప్పలు చెప్పుకుంటున్నారు.అభివృద్ధిపై నువ్వా నేనా అన్న ట్లు విమర్శలు, ప్రతి విమర్శలు చేసుకుంటూ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. అదేవిధంగా ఈ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థులు తమ తరపున పార్టీ అగ్ర నేతలు ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు టూర్ ను ప్లాన్ చేస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పార్టీ అగ్రనేతలు, బిజెపి అభ్యర్థి తరపున కేంద్ర మంత్రులు, జాతీయ నాయకులు, బిఆర్ఎస్ అభ్యర్థి తరపున మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్,హరీష్ రావు ఎన్నికల ప్రచారంలో పాల్గొనేలా ఆయా పార్టీలు ప్లాన్ చేస్తున్నాయి. ఇందులో భాగంగా సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో భారీ బహిరంగ సభలు, సమావేశాలకు పార్టీలు ప్లాన్ చేస్తున్నాయి.

# గద్దె దింపితేనే గుర్తుకొచ్చిన ప్రజలు



- ఎన్నికల అనంతరం కార్లు తుక్కులో అమ్మేయాలి
- రఘురాం రెడ్డికి భారీ విజయాన్ని అందిద్దాం
- కొత్తగూడెంలో మంత్రి పొంగులేటి



**కొత్తగూడెం, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కారు తుక్కు తుక్కు కానుందని, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డికి కేవలం కొత్తగూడెం నియోజకవర్గంలోనే లక్ష ఓట్ల మెజారిటీ అందిద్దామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.శనివారం కొత్తగూడెంలో నిర్వహించిన కాంగ్రెస్ నియోజక వర్గస్థాయి సమావేశంలో ఆయన ప్రసంగించారు.గతంలో బీఆర్ఎస్ పార్టీ మాయమాటలు నమ్మి వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్ లో చేరి అక్కడ ఇమడలేక కాంగ్రెస్ లో చేరిన వారందరికీ శిరస్సు వంచి ఆహ్వానం పలుకుతున్నా అని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన కాంగ్రెస్ అనుకూల ఫలితాలే లోక్ సభ ఎన్నికల్లోనూ పునరావృతం అవుతాయని తెలిపారు. బీఆర్ఎస్ పాలకులకు గత పది సంవత్సరాల్లో ప్రజలు గుర్తు రాలేదని, వారి ప్రభుత్వం పడిపోయాకనే జనం ధ్యాస మొదలైందా అని మంత్రి పొంగులేటి ఎద్దేవా చేశారు. రైతుల రుణమాఫీ గురించి మాట్లాడే నైతికత బీఆర్ ఎస్ కు లేదని, కొత్త ప్రభుత్వాన్ని విమర్శించడానికి కనీసం సిగ్గుండాలి అన్నారు. గత ప్రభుత్వం హయాంలో నిర్మించిన కాళేశ్వరం,ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో విచారణ జరుగుతుందని గుణపాఠం తప్పదని తెలిపారు. మతాలు, ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టే బీ జే పీ నీ నమ్మొద్దని అన్నారు. బీ ఆర్ఎస్, బీ జే పీ రెండూ ఒకటే అని విమర్శించారు. నన్ను ఆశీర్వదించండి: రఘురాం రెడ్డి, ప్రజా సేవ కోసం, సోనియమ్మ పిలుపుతో ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నా అని ప్రజలంతా ఆశీర్వదించాలని కాంగ్రెస్ లోక్ సభ ఖమ్మం ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘు రాంరెడ్డి అన్నారు. దేశ సమైక్యత కోసం రాహుల్ గాంధీ ప్రధాని కావాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సమన్వయ కర్త తుళ్లూరి బ్రహ్మయ్య, జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పొదెం వీరయ్య, తోట దేవి ప్రసన్న, టిపిసిసి సభ్యులు నాగ సీతారాములు, సీపీఎం రాష్ట్ర నాయకులు కాసాని ఐలయ్య,సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, సీ పీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, కాంగ్రెస్ నాయకులు తూము చౌదరి, ఆళ్ళ మురళి, నాగేంద్ర త్రివేది, పెద్దబాబు, చీకటి కార్తీక్, ఎడవల్లి కృష్ణ, కోనేరు సత్యనారాయణ, ఐఎన్ టీయుసీ నాయకులు త్యాగరాజన్, ఆల్బర్ట్, ఎండీ.రజాక్, విప్లవ రెడ్డి, టీజేఎస్ నాయకులు రామనాథం, సుందర్లాల్, కోరిస్ బాల ప్రసాద్, వెంకటేష్ రియాజ్, అహ్మద్, కనకరాజు అమ్ములు రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నెమలి మల్లమ్మకు ఎమ్మెల్యే నివాళులు



**నాచారం, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** అనారోగ్యంతో మరణించిన మల్లాపూర్ కి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు నెమలి రవి అమ్మ నెమలి మల్లమ్మ మృతదేహానికి నివాళులు అర్పించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అందాల పోటీల్లో... 60 ఏళ్ల 'భామ'కు కిరీటం



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** అందాల పోటీ అంటే మనకు టీనేజ్ అమ్మాయిలే గుర్తిస్తారు. అయితే అర్జెంటీనాకు చెందిన అలెజాంద్రా మరీసా రొడ్రిగోజ్(60) సరికొత్త చరిత్ర సృష్టించారు. ఆరు పదుల వయసులో అందంతో కుర్రకారు మతి పోగొడుతోన్న ఈ భామ తాజాగా మిస్ యూనివర్స్ ప్రాతినిధ్యం కోసం జరుగుతున్న పోటీల్లో కిరీటం దక్కించుకున్నారు. అర్జెంటీనాలోని బ్యూనస్ ఎయిర్స్లో జరిగిన అందాల పోటీలో 'మిస్ యూనివర్స్ బ్యూనస్ ఎయిర్స్' టైటిల్ గెలుచుకున్నారు.

## మెట్రో కారిడార్ విస్తరణపై కసరత్తు



**హైదరాబాద్, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** పాతబస్తీ మీదుగా శంషాబాద్ ఎయిర్ పోర్టు వరకు మెట్రో కారిడార్ను మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి పరిశీలించారు. నాగోల్-చాంద్రాయణగుట్ట మార్గంలో కాలినడకన వెళ్తూ ఫ్లైఓవర్లు, ప్రైవేటు స్థలాల వివరాలను ఆరా తీశారు. వాటికి అనుగుణంగా ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు.

## పెద్దమ్మ తల్లికి పొంగులేటి పూజలు



**పాల్వంచ, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** కొత్తగూడెంలో కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశానికి శనివారం సాయంత్రం వెళ్తూ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి పాల్వంచలోని పెద్దమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

# రాముని పేరుతో రాయకీయం తగదు

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** పదేండ్ల పాలనలో కెసిఆర్ నాలుగు కోట్ల ప్రజలను నమ్మించి గొంతు కోసి అధికారం చేత పట్టి రాష్ట్రాన్ని బ్రష్టు పట్టించారని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజేంద్రనగర్ రోడ్డు షో లో ధ్వజమెత్తారు.నమో అంటే దాని అర్థం నమ్మించి మోసం చేయడం అని రేవంత్ రెడ్డి విమర్శించారు. చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి కి మద్దతుగా రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఉప్పరపల్లి చౌరస్తా నుంచి హైదర్గూడా చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం అక్కడ నిర్వహించిన భారీ బహిరంగ సభలో పాల్గొని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరై పార్టీ శ్రేణులు కార్యకర్తలు ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. బిజెపి, బిఆర్ఎస్,పార్టీ విధివిధానాలపై ముఖ్యమంత్రి నిప్పులు చెరిగారు.బిజెపి మతాన్ని అడ్డుపెట్టుకొని ఓట్లు అభ్యర్థి ఇస్తే కెసిఆర్ మాత్రం ప్రజల్ని మోసం చేసి మరోసారి మభ్య పెట్టేందుకు బస్సు యాత్ర చూస్తున్నారని ఆయన మండిపడ్డారు.తాజాగా బిజెపి రాజ్యాంగానికి విరుద్ధంగా ఎన్నో రిజర్వేషన్లను రద్దు చేయాలని చూస్తుందని ఆయన విమర్శించారు. ఇక 10 సంవత్సరాలుగా ముఖ్యమంత్రిగా పని చేసిన కేసీఆర్ ఏనాడ ప్రగతి భవన్ కు రాలేదని ఇప్పుడు ప్రజల్ని నమ్మించి వంచించేందుకు బస్సు యాత్రల పేర్లతో ప్రజల్లో తిరుగుతున్నారని ఇలాంటి మోసగాళ్లను నమ్మి ఓట్లు వేస్తే చివరకు మన చేతిలో చిప్పే మిగులుతుందని రేవంత్ రెడ్డి విమర్శించారు.ఇటు బిజెపి అటు కెసిఆర్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే మన రాష్ట్రంలో మాఫియాలు పెట్రేగిపోతారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందంటే అది నెరవేర్చే వరకు నిద్రపోదని ఆయన అన్నారు.కాంగ్రెస్ హయాంలో రేషన్ కార్డులు,ఆరోగ్యశ్రీ,రైతు రుణమాఫీ,ప్రతి రైతుకు సాగునీరు,పట్టణ ప్రజలకు తాగునీటి అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనిని ఆయన గుర్తు చేశారు. చేవెళ్లలో రంజిత్ రెడ్డి విజయం సాధించడం తథ్యమని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.గడ్డం రంజిత్ రెడ్డి ని ఎంపిగా గెలిపిస్తే లక్ష కోట్లు కేటాయించి అభివృద్ధి పనులను చేపడతానని రేవంత్ రెడ్డి అన్నారు. గండిపేట హిమాయత్ సాగర్ లను అభివృద్ధి చేయాలంటే ఒక రంజిత్ రెడ్డి తోనే సాధ్యమని ఆయన అన్నారు.గడ్డం రంజిత్ రెడ్డి నిస్వార్థమైన రాజకీయాలు చేస్తారని అందుకే కేంద్రానికి వెళ్లి సోనియమ్మతో ఒప్పించి చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా రంజిత్ రెడ్డిని నిలబెట్టినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత తనదేనని రేవంత్ రెడ్డి అన్నారు. అందుకు చేవెళ్ల పార్లమెంట్ ఎంపీగా గడ్డం రంజిత్ రెడ్డి గెలిస్తే అలాగే రాష్ట్రంలో అధిక స్థానాలు కాంగ్రెస్ ఎంపీలు గెలుపొందితే అదంతా సాధ్యమవుతుందని ప్రజలకు వివరించారు. దేవుడు గుడిలో ఉండాలే భక్తి గుండెలో ఉండాలి అంతే తప్ప మాతపరమైన రాజకీయాలు చేసే బిజెపిని పాతాళంలోకి తొక్కలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. బిజెపి నేతలు దేవుని పేర్లు చెప్పుకొని ఓట్లు అడుక్కునే కక్కుర్తి ఉందంటే హాస్యాస్పదంగా ఉందన్నారు.ఈరోజు కేంద్రం ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లు రద్దు చేస్తామని ప్రకటిస్తుందని అందుకు కొండ విశ్వేశ్వర్ రెడ్డి సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. దళితులను గిరిజనులను ఓబీసీలను ఇప్పటికే వారికున్న హక్కులను కేంద్రం ఒకటొకటిగా తొలగిస్తుందని మండిపడ్డారు.కొండా విశ్వేశ్వర్ రెడ్డి కుటుంబానికి మంచి చరిత్ర ఉందని ఆ చరిత్రను పాడు చేసుకోకండని ఆయన హితువు పలికారు. రంజిత్ రెడ్డిని లక్ష్యం మెజారిటీతో గెలిపించండని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదు: కొండాపై రంజిత్ ఫైర్ తనపై కావాలనే రాజకీయ బురద చల్లాలని కొండ విశ్వేశ్వర్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నాడని లేనిపోని అసత్య ఆరోపణలు చేసి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్న కొండ ప్రయత్నం చేస్తున్నాడని కొండా విశ్వేశ్వర్ రెడ్డి పై రంజిత్ రెడ్డి మండిపడ్డారు. తను చేస్తున్న అసత్య ఆరోపణలు పై బహిరంగ చర్చకు నేను సిద్ధం రెండు రోజుల్లో ఎక్కడికి రమ్మంటావో చెప్పు నేను అక్కడికి వస్తాను లేదంటే నాపై చేస్తున్న తప్పుడు ఆరోపణలను మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం కంటెస్టెంట్ ఎమ్మెల్యే కస్తూరి నరేందర్ ముదిరాజ్, తెలంగాణ డైరీ అభివృద్ధి శాఖ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్,మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షు రాలు కుమారి అబ్దేశి సదాలక్ష్మి,రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జల్లపల్లి నరేందర్, మంచర్ల అశోక్, సంజయ్ కుమార్ యాదవ్, జగన్మోహన్, శంషాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్, మణి కొండ మున్సిపాలిటీ అధ్యక్షుడు మెరుగు జితేందర్ రెడ్డి, మైలార్దేవపల్లి డివిజన్ పార్టీ అధ్యక్షుడు ఎన్. ధనంజయ్, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కోరని బాలరాజ్, బుద్వేల్ గ్రామ ప్రెసిడెంట్ కోరని శ్యామ్, మాజీ కౌన్సిలర్ కోరని దయానంద్,బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి, కార్పొరేషన్ కార్పొరేటర్లు, రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఐదు డివిజన్ల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు అలాగే రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని గండిపేట రాజేంద్రనగర్ శంషాబాద్ మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు వేల సంఖ్యలో తరలివచ్చారు.

# సిద్దిపేట ఇజ్జత్ తీస్తున్న హరీష్ రావు

- రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరికలు
- బిఆర్ఎస్ ను రద్దుచేసే దమ్ము ఉందా
- కొండపాక మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు చింతల సాయిబాబ



**సిద్దిపేట, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు ,రైతులకు రెండు లక్షల రుణాపీకి ఆకర్షితులమై శనివారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్వగృహంలో, సిద్దిపేట జిల్లా డిసిసి అధ్యక్షుడు మాజి ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి, కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాసరి లింగరావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ మాజి ముఖ్యమంత్రి కేసీఆర్ సన్నిహితులు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మడుపు భూమిరెడ్డి, కొండపాక మండల ఎంపిపి అనసూయ, కనకరాములు, కొండపాక మండల ఎంపిటిసిల ఫోరమ్ అధ్యక్షుడు చింతల సాయిబాబ, జిల్లా సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షుడు ఆరెపల్లి మహదేవ్ గౌడ్, మరికొంత మందితో కలసి కాంగ్రెస్ పార్టీలో చేరి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా పార్టీ కండువా వేసుకున్నారు.అనంతరం హైదరాబాద్ నుండి కొండపాక మండలానికి చేరుకొని విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సాయిబాబ మాట్లాడుతూ

హరీష్ రావుకు రాష్ట్ర ప్రజల పట్ల చిత్తశుద్ధి ఉంటే ఈ రోజు బీఆరెస్ పార్టీ ప్రజల్లో అబాసుపాలు అయ్యేది కాదని అన్నారు. మీ నియంతృత్వ కుటుంబ పాలనతో రాష్ట్రాన్ని బ్రష్టు పట్టించారని మండిపడ్డారు. ప్రతినిత్యం గ్రామాల్లో తిరుగుతున్న మాకు అభివృద్ధి విషయంలో ప్రజల నుండి ఎదురవుతున్న సమస్యలు చెప్పుకోవడానికి వస్తే ఎంపిటిసిల వ్యవస్థనే రద్దు చేస్తానన్న నీవు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజీనామాతో సవాలు చేయడం సిగ్గు చేటని ఎద్దేవాచేశారు. నీకు దమ్ముంటే ,రైతులపై ప్రేమంటే వెంటనే స్పీకర్ ఫార్మేట్‌లో రాజీనామా చేసి చిత్తశుద్ధిని నిరూపించు కోవాలని అన్నారు. లింగరావు మాట్లాడుతూ హరీష్ రావు నీటి పారుదల శాఖ మంత్రిగా ఉండి కాళేశ్వరం ప్రాజెక్ట్ లో కోట్ల రూపాయల అవినీతి చేసి, నాసిరకం ప్రాజెక్టులు నిర్మించి, నిధులను కమీషండ్ల రూపంలో దండుకున్న బీఆరెస్ పాలకులు. నిర్మించిన ప్రాజెక్టు పనులపై కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ చేస్తుంటే, పార్లమెంట్ ఎన్నికల వేల ప్రజల ద్రుష్టి మరల్చడానికి తప్పుడు రాజీనామాతో డ్రామాలాడడం సిగ్గుచేటని అన్నారు. ఈ కాళేశ్వరం విచారణలో హరీష్ రావు మొదటి ముద్దాయిగా తేలడం ఖాయమన్నారు. త్వరలో హరీష్ రావు జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. మీకు రైతులపై ప్రేమ ఉంటే ఎందుకు మీ ప్రభుత్వంలో రుణమాఫీ చేయలేదో ప్రజలకు చెప్పాలని మండిపడ్డారు.

గతంలో పెట్రోల్ పోసుకొని అగ్గిపెట్టె మరిచి పోయిన హరీష్ రావు ఇప్పుడు రాజీనామా పేరుతో స్పీకర్ ఫార్మేట్‌లో ఇవ్వకుండా సీస పద్యాల లెక్క తప్పుడు రాజీనామా లేఖ రాసి డ్రామాలాడుతు సిద్దిపేట జిల్లా పరువు తీస్తుండని మండిపడ్డారు. ఆగస్టు 15వరకు రైతులకు రుణమాఫీ చేస్తామన్నారు.

ఎన్ని తప్పుడు మాటలు చెప్పిన హరిష్ రావును రైతులు నమ్మే స్థితిలో లేరన్నారు. కాంగ్రెస్ పార్టీ వెంటనే రైతులు ఉంటారని ఎంపీగా నీలం మధును గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో కొండపాక మండల ఎస్సి సెల్ అధ్యక్షుడు కొమ్ము మల్లికార్జున్ మాదిగ, కొండపాక మండల యూవజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్ట పరశురాములు, కొండపాక మండల సోషల్ మీడియా ఇంచార్జి మెరుగు ప్రభాస్, దుద్దెడ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పంజా అఖిల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 29న... గాంధీభవన్ లో కురుమల ఆత్మీయ సమ్మేళనం

### కురుమల ఆత్మీయ సమ్మేళనం పోస్టరు ఆవిష్కరించిన ముఖ్యమంత్రి



**హైదరాబాద్, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని వారి నివాసంలో శనివారం కురుమ జేఏసీ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. కలిసి గొంగడి, కురుమ రుమాలుతో ఘనంగా సత్కరించారు.ఈ నెల 29 సోమవారం గాంధీ భవన్‌లో నిర్వహిస్తున్న కురుమల ఆత్మీయ సమ్మేళనం, హైదరాబాద్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మొదటి అధ్యక్షులు, హైదరాబాద్ కర్ణాటక గాంధీ, గాంధీ భవన్ స్థాపకులు కొల్లూరు మల్లప్ప చిత్రపటం ఆవిష్కరణకు ఆహ్వానించారు.ఆయా కార్యక్రమాలకు సంబంధించిన పోస్టర్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సెక్రెటరీ కొత్త కురుమ శివకుమార్ కురుమ, రాష్ట్ర కురుమ సంఘం కార్యదర్శి గొరిగె మల్లేష్ కురుమ,కురుమ సంఘం రాష్ట్ర యూత్ అధ్యక్షులు తూముకుంట అరుణ్ కుమార్ కురుమ, ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ నాయకులు మంత్రి సుభాష్ కురుమ లండన్, కురుమ జేఏసీ, ఓయూ జేఏసీ నాయకులు కొంగల పాండు కురుమ పాలమూరు,నల్గొండ జిల్లా కురుమ సంఘం నాయకులు మంత్రి రవీంద్రనాథ్ కురుమ,తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ వన్నాడి రమేష్ కురుమ, మేడ్చల్ జిల్లా కురుమ యువ నాయకులు గొరిగె జశ్వంత్ కురుమ తదితరులు పాల్గొన్నారు.



## కోదండరాంను కలిసిన మల్లన్న

**హైదరాబాద్, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** పట్టభద్రుల కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ప్రొఫెసర్ కోదండరాంను మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం ఈ సందర్భంగా ఆయన్ను శాలువాతో సన్మానించి ఆశీర్వాదం తీసుకున్నారు. తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ను కాంగ్రెస్ అధిష్ఠానం ఇటీవల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మల్లన్న కోదండరాంను కలిశారు.

## లంచం తీసుకుంటూ... గంగాధర సబ్ రిజస్ట్రార్ అరెస్ట్

### ఉప్పల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో పెరిగిన అవినీతి



**గంగాధర, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** గంగాధర సబ్ రిజస్ట్రార్ కార్యాలయంలో ఇంచార్జీ సబ్ రిజస్ట్రార్‌గా పనిచేస్తున్న శివారం సురేష్ బాబు శనివారం 10వేల రూపాయల లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు దొరికారు. ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి, ఫిర్యాదు దారుడు ఆకుల అంజయ్య తెలిపిన వివరాల ప్రకారం రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వెంకంపేట గ్రామానికి చెందిన కొక్కుల అజయ్ కుమార్ అనే వ్యక్తి కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం రేకుర్తి గ్రామ శివారులోని సర్వే నెంబర్ 131లో 486.42 చదరపు గజాల భూమిని తన తండ్రి కొక్కుల రాజేశం నుండి గిఫ్ట్ డీడ్ చేయించుకోవడానికి రెండు రోజుల క్రితం గంగాధర సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వచ్చి గంగాధరకు చెందిన తన మిత్రుడు ఆకుల అంజయ్య ద్వారా ఇంచార్జ్ సబ్ రిజిస్టర్ శివారం సురేష్ బాబును సంప్రదించారు. గిఫ్ట్ డీడ్ చేయడానికి ఇంచార్జ్ సబ్ రిజిస్ట్రార్ పదివేల రూపాయలు డిమాండ్ చేయగా ఆకుల అంజయ్య ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. కాగా శనివారం సబ్ రిజిస్ట్రార్ సూచనల మేరకు పదివేల రూపాయలను కార్యాలయంలో ఆఫీస్ సబార్డినేట్ గా పని చేస్తున్న కొత్తకొండ శ్రీధర్ కు ఇచ్చాడు. దీంతో ఏసీబీ అధికారులు దాడి చేసి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఇంచార్జి సబ్ రిజిస్టర్ సురేష్ బాబు, ఆఫీస్ సబార్డినేట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగి కొత్తకొండ శ్రీధర్ లపై కేసు నమోదు చేసి ఏసీబీ కోర్టులో హాజరు పరచనున్నట్లు ఏసీబీ డిఎస్పి రమణమూర్తి తెలిపారు. కాగా ఉప్పల్ సబ్ రిజిస్టార్ కార్యాలయం లోనూ అవినీతి మితిమీరిందని, బ్రోకర్ల అవతారం ఎత్తిన డాక్యుమెంట్ రైటర్లు సబ్ రిజిస్ట్రార్ కు డబ్బులు ఇవ్వాలని లంచాలు వసూలు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.

## భాగవతం విజ్ఞాన సర్వస్వం

### డాక్టర్ మల్లు వేంకటరెడ్డి

**కర్నూలు/గోనెగండ్ల, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** భాగవతం సాక్షాత్కరించిన భగవత్స్వరూపమని, భాగవతం విజ్ఞాన సర్వస్వమని భాగవతం భగవంతుని దర్శనం చేయిస్తుందని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో గోనెగండ్ల మండలం, గాజులదిన్నె గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోపూజ కుంకుమార్చనతో పాటు ధార్మిక సభా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు భాగవతంలోని భక్తి తత్త్వాన్ని గురించి వివరించారు. మూడు రోజుల పాటు శ్రీమద్రామాయణం,మహాభారతం, భగవద్గీతలపై కర్నూలుకు చెందిన భానోజీరావు చేసిన ప్రవచనాలు భక్తులను అలరించాయి. ఈ కార్యక్రమంలో గ్రామ భక్త మండలి బోయ శివశంకర్,బి.పి.రంగన్న, కె.హనుమంతు, జె.మహానంది,మధు, బి.టి.రామకృష్ణ,శ్రీదేవి, నాగలక్ష్మి, విరూపాక్షమ్మ, రాజేశ్వరమ్మతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## ఇంజనీరింగ్ విద్యార్థిని...

# మింగిన బెట్టింగ్ భూతం

- చోద్యం చేస్తున్న నిఘా వ్యవస్థ
- అనుమతి లేని అన్ లైన్ యాప్స్ బ్యాన్ చేయాలి
- జిల్లా పేరెంట్స్ కమిటీ డిమాండ్



**సంగారెడ్డి, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్రమ వ్యాపారాల పై ఉక్కు పాదం మోపుతామని సంబధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నారు. సంబధిత నిఘా అధికారుల వైఫల్యం వల్లే యువత తమ విలువైన జీవితాలు పోగొట్టు కుట్టున్నారని జిల్లా పెరెంట్ కమిటి ఉస్మాన్ ఆవేదనను వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళ్ళితే సదాశివపేట పట్టణం చెందిన ఇంజనీరింగ్ విద్యార్థి వినీత్ తండ్రి ఆదర్శ్ కుమార్ గొల్ల కేరి (22) సంవత్సరాల యువకుడు క్రికెట్ బెట్టింగ్ లో సులువుగా డబ్బులు సంపాదించ వచ్చు అనే ఆలోచనలో అన్ లైన్ క్రికెట్ బెట్టింగ్, ఆడుతూ డబ్బులు పెట్టీ నిత్యం మోసపుతున్నారు. లాగైయిన గెలువాలని తపనతో 25లక్షల వరకు అన్ లైన్ లో బెట్టింగులు కట్టారు. ఆ విషయం ఎవరితో షేరు చేయలేదు. ఇంట్లో కుటుంబ సభ్యులకు తెలియకుండా క్రికెట్ బెట్టింగ్ ఆడి లక్షల్లో డబ్బులు పోగొట్టు కున్నారు.మొదట వేళల్లో బెట్టింగ్ అడారు. రోజు రోజు లక్షల్లో బెట్టింగ్ ఆడటం మొదలు పెట్టారు. వారం రోజుల్లోనే వివిధ లోన్ యాప్స్ ద్వార 25లక్షల వరకు లోన్లు తీసుకొని క్రికెట్ బెట్టింగ్ కట్టి పొగుట్టుకొన్నారు. పొగుట్టు కున్న డబ్బు తీరిగి రాబట్టాలనే తపనతో మరింత ఆడారు.కానీ ఆ క్రికెట్ బెట్టింగ్ వినీత్ ను కరుణించ లేదు.ఎన్ని క్రికెట్ మ్యాచ్ కట్టిన అతని డబ్బులు గెలుచు కోలేక పోవడంతో మానసిక క్షోభకు గురయ్యారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంట్లో ఉన్న ఫ్యాన్ కు ఊరి వేసుకొని అత్మ హత్యకు పాల్పడ్డాడు. పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టామని ఇన్స్పెక్టర్ మహేష్ గౌడ్ తెలిపారు.

# మతి భ్రమించి మాట్లాడుతున్న కవిత

- బలరాం నాయక్ ను విమర్శించే స్థాయి మాలోత్ కవితకు లేదు
- ములుగు డిసిసి అధ్యక్షులు పైడాకుల అశోక్



**ములుగు, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** ములుగు జిల్లా డిసిసి అధ్యక్షులు పైడాకుల అశోక్ జిల్లా కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ మాలోత్ కవిత ఎంపీగా గెలిచి ములుగు నియోజకవర్గానికి ఎక్కడన్నా తట్టెడు మట్టి పోసి అభివృద్ధి చేసిందో చెప్పాలని, అభివృద్ధి చేయని కవితకు ఓటు ఎందుకు వేయాలని ప్రజలు నిలదీస్తున్నారని ఆయన అన్నారు. మహబూబాబాద్ నియోజకవర్గంలో ఎక్కడ కూడా అభివృద్ధి పనులు చేయలేదని రుజువు అయిందని, కాంగ్రెస్ పార్టీ మీ నాన్న రెడ్య నాయక్‌ను ఎమ్మెల్యేగా మంత్రిగా చేసిందని,నిన్ను మహబూబాబాద్ ఎమ్మెల్యేను చేసింది కాంగ్రెస్ పార్టీ కాదా అని తిన్నింటి వాసాలు లెక్కబెడతారా అని కవితపై విరుచుకు పడ్డారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మంత్రి అయిన వెంటనే సీతక్క 300 కోట్లతో భవనాలు,సిసి రోడ్ల అభివృద్ధి చేపట్టడం జరిగిందని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఐదు గ్యారంటీలు అమలు చేసిందని అంతేకాకుండా ఆగస్టు 15 లోపు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారని ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని దీనితో బిఆర్ఎస్, బిజెపి నాయకులకు ఓటమి భయం పట్టుకొని మతిభ్రమించి కాంగ్రెస్ పార్టీపై, బలరాం నాయక్ పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ప్రజలే గుణపాఠం చెప్తారని డిసిసి అధ్యక్షులు పైడాకుల అశోక్ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మూసీ రివర్... హెరిటేజ్ ఇంటర్ ఫేస్ వాక్

### వారసత్వ సంపదను పరిరక్షించుకోవాలి

### డీహెచ్ఎటీ ఛైర్మన్ ఎం.వేదకుమార్ పిలుపు



**హైదరాబాద్, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** అమూల్యమైన ప్రకృతి వారసత్వ సంపదను పరిరక్షించుకోవాలని దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్(డీహెచ్ఎటీ) చైర్మన్ మణికొండ వేదకుమార్ అన్నారు. ఈ మేరకు శనివారం దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్(డాట్) సహకారంతో ఐకోమోస్ ఇండియా ఆధ్వర్యంలో శనివారం నది చరిత్రను గుర్తు చేసుకుంటూ మూసీ రివర్ అండ్ హెరిటేజ్ ఇంటర్ ఫేస్ వాక్ నిర్వహించారు. డీహెచ్ఎటీ చైర్మన్ వేదకుమార్ మణికొండ నేతృత్వంలో 60 మందితో కలిసి నది చరిత్రను, ప్రాముఖ్యతను, వైభవాన్ని తిరిగి తీసుకురావడంపై, పౌర సమాజం కూడా మూసీ నది పునరుద్ధరణ కార్యక్రమాల్లో భాగస్వాములు కావడంపై అవసరాన్ని తెలియ చెయటానికి నదీ తీరం వెంబడి నడకను సాగించారు. ఉస్మానియా జనరల్ ఆస్పత్రి వరకు సాగిన పాదయాత్రలో హైదరాబాద్ చరిత్రను పరిశీలించారు. ప్రకృతి, సంస్కృతి మధ్య ఆకర్షణీయమైన సంబంధాన్ని వివరిస్తూ వాటి ప్రాముఖ్యతను చెప్పారు. 1908 నాటి చారిత్రాత్మక వరదలను ప్రస్తావిస్తూ ఆనాటి వరద భాధితుల ప్రాణాలను కాపాడడంలో ప్రాణహిత చింతచెట్టు ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమానికి ఐకోమోస్ ఇండియా కార్యదర్శి నితిన్ సిన్హా, జిఎస్వి సూర్యనారాయణ మూర్తి కళాకారులు లక్ష్మీ నారాయణ, గణేష్, ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ హైదర్, డాక్టర్ వసంత శోభ, ఇందిరా కొల్లి, జేబీఆర్ ఆర్కిటెక్చర్ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ ప్రగతి, బిందు భార్గవి ఖైజర్, రఘు, ఇబ్రహీం తదితరులు మాట్లాడారు.

## మోడల్ స్కూల్ ప్రవేశపరీక్ష కీ విడుదల




**కారేపల్లి, ఏప్రిల్ 27 (నిఘా న్యూస్):** కారేపల్లి మండల కేంద్రంలో తెలంగాణ మోడల్ స్కూల్లో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు జరిగిన ప్రవేశ పరీక్షాల కీ శనివారం విడుదల చేసినట్లు కారేపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మహమ్మద్ అక్తర్ తెలిపారు. మోడల్ స్కూల్లో ప్రవేశాలకు ఈనెల 7న ప్రవేశ పరీక్ష నిర్వహించామని, దానికి సంబంధించి పరీక్ష జవాబులను తెలంగాణ ఎంఎస్. సీజీజీ. జీవోవీ. ఇన్ సైట్లో ఉంచారన్నారు. అసక్తి గల వారు జవాబులను సరిచూసుకోవచ్చన్నారు.

# ఈటల నాకు మంచి స్నేహితుడు





- ఒక ఫంక్షన్ లో కలిస్తే పలకరించాను
- మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి
- కెసిఆర్ నాకు భగవంతుడితో సమానం
- పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి
- బీఆర్ఎస్ 23వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కీసర, ఏప్రిల్26 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి పార్లమెంట్, మేడ్చల్ నియోజకవర్గ పరిధి నాగారం దమ్మాయిగూడ మున్సిపాలిటీ రెట్రో హెూటల్‌లో జరిగిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సన్నాహక సమావేశంలో మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డితో కలిసి, పాల్గొన్న మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా పార్టీ క్యాడర్‌కి దిశా,నిర్దేశం చేశారు. పార్టీ గెలుపు కోసం అందరూ సమన్వయంతో పని చేయాలని కోరారు. తదనంతరం బీఆర్ఎస్ పార్టీ 23వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండా ఎగురవేసి, ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ మల్కాజిగిరికి ఈటల ఏం చేసిండు బిజెపికి క్యాడర్ లేదు, లీడర్ లేడు తను స్థానికుడు కాదు, దేవుని పేరు చెప్తే ఓట్లు పడవు అభివృద్ధి చేస్తే ఓట్లు పడతాయి ప్రజలు అన్ని గమనిస్తున్నారు. నిన్న ఒక పెళ్లిలో మంచితనంతో పలకరించిన పాత మిత్రుడు అని స్పోర్టివ్‌గా అన్నాను.దానిని సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు. ఇక్కడ గెలిచేది లక్ష్మారెడ్డి, మల్కాజిగిరిలో బీఆర్ఎస్ పార్టీ గెలుస్తుంది. బంగారం లాంటి మనిషి లక్ష్మారెడ్డి మేమంతా బాధ్యత తీసుకొని, కంకణం కట్టుకొని గెలిపిస్తాం, అంతా కలిసి పనిచేసి, గెలిపిస్తాం. కాంగ్రెస్ పార్టీని ఎవరు నమ్మరు మన బీఆర్ఎస్ పార్టీ గ్రాఫ్ పెరిగింది. లీడర్ పోతే క్యాడర్ పోలేదు. పార్టీ బలంగా ఉంది అన్నారు.

తదనంతరం మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజలందరినీ ఒక్క తాటి మీదకి తెచ్చి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి, స్వరాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తూ, యావత్ భారత దేశానికే ఆదర్శంగా నిలుస్తున్న మన భారత రాష్ట్ర సమితి పార్టీ శ్రేణులకు బీఆర్ఎస్ పార్టీ 23వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు కొందరు అన్ని పదవులు అనుభవించి, పార్టీకి మోసం చేసి వెళ్లిపోతున్నారు. వాళ్ల అందరికీ ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. బీజేపీ, కాంగ్రెస్ దొందూ దొందే రెండు జాతీయ పార్టీలు ప్రజలను మోసం చేశాయి అన్నారు. బీఆర్ఎస్ క్యాడర్ చాలా బలంగా ఉందని, గత 25సంవత్సరాలుగా ప్రజా క్షేత్రంలో ఉన్నాను,ఎన్నో సేవా కార్యక్రమాలు చేశాను. కరోనా కష్టకాలంలో ప్రజలను ఆదుకున్నాను. ఇప్పుడు భగవంతుడు లాంటి కేసీఆర్ నాకు మల్కాజిగిరి పార్లమెంట్ ఎంపీగా పోటీ చేసే అవకాశం ఇచ్చారు. దయచేసి ఒక్క అవకాశం ఇచ్చి, ఆశీర్వదించండి. కారు గుర్తుకు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎందుకంటే ప్రజల మీద ప్రేమ లేని వారికి, పరిపాలన అంటే తెలియని వాళ్లకు, కరోనా కష్ట కాలంలో ప్రజలను పట్టించుకోని బీజేపీ, కాంగ్రెస్ నాయకులు ప్రజలకు ఏం అభివృద్ధిని అందిస్తారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి చామకూర భద్రారెడ్డి, దమ్మాయిగూడ మున్సిపల్ చైర్ పర్సన్ ప్రణీత, సభాధ్యక్షుడు శ్రీధర్, తిరుపతి రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, ఉద్యమ కారులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com